VISALAANDHRA, VIJAYAWADA-4. Phone 376

* * * Regd No. H- 203

విశాలాంధ్ర

701795

సంపుటి 14 సంచిక 190] విజయవాడ • 25-9-1964 శుక్రవారం [6 పేజీలు 7 పై.

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

సాదిక్‌కు జాతీయమహాసభ పార్లమెంటరీపార్టీ అండదండలు

మెజారిటీ సభ్యులు అవిశ్వాస తీర్మానం తేనున్నారనేవార్త పూర్తిగా అబద్ధమని ఖండన

మహారాష్ట్రలో జొన్నల కొనుగోలు పూర్తిగా ప్రభుత్వ స్వాధీనం

వచ్చే పంటకాలంనుండి

బొంబాయి, సెప్టెంబర్ 24

వచ్చేపంట తరుణం నుండి మహారాష్ట్రలో ప్రభుత్వమే ఉత్పత్తిదారుల నుండి సరాసరి జొన్నలు ఖరీదు చేస్తుంది.

నిన్నటి రాష్ట్ర మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ యీ విషయం పత్రికల వారికి తెలియజేశారు.

ప్రభుత్వం ముమ్ముందు యేర్పాటు చేసే ఏజెన్సీ సంస్థ ద్వారానూ, సహకార సంఘాల ద్వారానూ, ఇతర ఏజన్సీల ద్వారానూ యీ పని చేస్తుంది.

కొనుగోలు యంత్రాంగాన్ని పటిష్ఠం చేసేటందుకు దర్యాప్తు తీసుకుంటున్నామనీ, జొన్నలమ్మే వాకదుకాణాల సంఖ్య పెంచుతున్నామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

మార్కెట్ ధరవరలతో నిమిత్తంలేకుండా క్వింటాల్ ఒకటి 45 రూపాయల చొప్పున జొన్నలను ప్రభుత్వం ఖరీదు చేస్తుంది.

ఉత్పత్తిదారులవద్ద ఖరీదుచేసే గోధుమ ధరను ప్రభుత్వం యిదివరకే నిర్ణయించింది. మధ్య రకం గోధుమ క్వింటాల్‌కు 60 రూపాయలు, మేలిరకానికి 65 రూపాయలు ధరనిర్ణయించబడింది.

అమ్మకం కొనగోలు సహకార యూనియన్‌ల పెట్టుబడికోసం మరో 10 కోట్ల రూపాయల మొత్తాన్ని రైతాంగంవద్ద సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది

ఉత్పత్తిదారులకు చెల్లించే ధాన్యం ధరలను ప్రభుత్వం యి తకు పూర్వమే నిర్ణయించింది. ఈ ధరలను రకాలవారి 41, 44, 47 రూపాయల చొప్పున నిర్ణయించారు.

వచ్చే సీజన్‌లో 45 కోట్ల రూపాయలు వెచ్చించి ఒక కోటి బస్తాల జొన్నలు ఖరీదు చేస్తారు ఈ విధంగా ఖరీదు చేసిన మొత్తంలో 35 శాతం అత్యవసర నిల్వగా వుంచుతారు.

రాష్ట్రంలో అవసరం మేరకు వాకదుకాణాలను రెట్టింపు చేయడానికైనా సరే ప్రభుత్వం సిద్ధంగా వుందని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శాస్త్రి, నందా గార్లతో కాశ్మీర్ హోంమంత్రి చర్చలు

శ్రీనగర్ సెప్టెంబరు 24

కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ అనుసరిస్తున్న విధానాలను, కార్యక్రమాలను తాము సంపూర్ణంగా బలపరుస్తున్నామని కాశ్మీర్‌లో అధికారంలో నున్న జాతీయ మహాసభ పార్లమెంటరీపార్టీ నేడు తీర్మానించింది శ్రీ సాదిక్‌పట్ల పార్టీలో విశ్వాసం సన్నగిల్లుతుందనే అభిప్రాయం కలుగజేయడానికి బక్షి వర్గం చేస్తున్న ప్రయత్నాలను సమావేశం ఖండించింది

జాతీయమహాసభ పార్లమెంటరీపార్టీ సమావేశం గత రెండురోజులుగా జరగుతున్నది ఈ సమావేశానికి 45 గురు శాసనసభ్యులు, 17 గురు శాసనమండలిసభ్యులుహాజరయ్యారు.

సాదిక్‌ను బలపరచడానికి కాశ్మీర్ జాతీయ మహాసభ పార్లమెంటరీపార్టీ వెనుకాడుతున్నదనే వాదాన్ని సృష్టి చేయానికి బక్షి గులాంమహమ్మద్ అనుచరులు కొందరు ప్రయత్నిస్తున్నారని పార్లమెంటరీపార్టీ సమావేశం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది.

అటువంటి అభిప్రాయం పూర్తిగా పొరపాటు. సాదిక్ నాయకత్వమే మంచా నమ్మకత్వమైనదనీ దృఢంగా నిలబడివున్నామని స్పష్టం చేయదలచాము' అని కూడా ఆ తీర్మానంలో ఉంది.

అటువంటి వారిపై క్రమశిక్షణాచర్యలు తీసుకోబడతాయి తన ఆరోగ్యం బాగుండలేదని సోమవారంనాడు బక్షి నాతో చెప్పారు తమని బలవంతంగా బక్షి యింటికి తీసుకువెళ్ళారని, మా త్రివర్గాన్ని సంక్షోభంలో పెట్టే ఉద్దేశ్యం తమకులేదని కొందరునాతో తర్వాత చెప్పారు' అని కాశ్మీ అన్నారు.

సాదిక్ పత్రికా ప్రకటన

బక్షి గులాం మహమ్మద్ గనుక కాశ్మీర్ విడిచి పెడి వెళ్ళిపోతే ఆయనపై తాని చర్య తీసుకోనని చెప్పినట్లు నిన్న పత్రికలలోవచ్చిన వార్త వట్టి అబద్ధమని కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్. సాదిక్ నేడొక ప్రకటన చేశారు.

తానసలు సోమవారంనాడు బక్షి ని కలుసుకోలేదనీ ఆయన అన్నారు.

శాస్త్రి, నందాలతో సంభాషణలు

బక్షి అరెస్టుకు దారితీసిన పరిస్థితులపై వివరణ

న్యూఢిల్లీ సెప్టెంబరు 23

కాశ్మీర్ మాజీప్రధాని బక్షిగులాం మహ్మద్, మరోనలుగురు అరెస్టుకు దారితీసిన పరిస్థితులను గురించి, కాశ్మీర్ హోంమంత్రి శ్రీ డి పి. ధార్ నేటిరాత్రి ప్రధానమంత్రి లాల్ బహదూర్‌శాస్త్రికి, కేంద్ర హోంమంత్రి నందాకు వివరించారు

శ్రీ డి పి. ధార్ నేటి సాయంత్రం శ్రీనగర్‌నుండి ఢిల్లీ వచ్చారు.

బక్షి గులాంమహమ్మద్ పై వచ్చిన అవినీతి ఆరోపణలు అలాగే క్రిమినల్ నేరాల విషయంలో రాష్ట్రప్రభుత్వం తీసుకోదలచిన చర్యలను గురించి ప్రధాన మంత్రికి శ్రీ ధార్ వివరించినట్లు తెలుస్తున్నది.

సాయంత్రం ఇక్కడికి వచ్చిన గంటలోనే శ్రీ ధార్ కేంద్ర హోంమంత్రి నందాను కలుసుకుని గంటసేపు మాట్లాడారు

ధార్‌తో తన సంభాషణలు అయిన తరువాత శ్రీ నందా పత్రికల వారితో మాట్లాడుతూ "కాశ్మీర్‌లోని పరిణామా లన్నింటి గురించి ఆయననుండి వివరంగా తెలుసుకోగలాను ఈ పరిణామాలకు దారితీసిన పరిస్థితులను అర్థంచేసుకో గల్గాను" అన్నాడు.

'బక్షి అరెస్టు విషయమై పార్లమెంటులో చెప్పిన దానికంటే అధికంగా ఇక్కడ చెప్పే దేమీలేదు అన్నారు

పత్రికా విలేకరు అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ ధార్ సమాధానంచెబుతూ "కాశ్మీర్‌లో పరిస్థితి మామూలుగా వుంది. మీ రక్కడికి వెళ్ళి సులభంగా చెలవు గడపవచ్చు అన్నారు

ప్రజలలో ఒకరకమయిన సంతోషాతిశయం వుంది. మేము తీసుకున్న చర్య సరియైనదని ప్రజలు సంతృప్తిచెందారు అయితే ఈ చర్యకు బహుశా కొద్ది ఆలస్యమయింది '

పార్లమెంటులోని కాశ్మీర్ సభ్యుడు శ్రీ ఎయమ్ తరిక్ కేంద్ర హోంమంత్రి నందాను కలుసుకొని బక్షి అరెస్టువల్ల ఏర్పడే చిక్కులను గురించి చర్చించారు.

కాశ్మీర్ హోంమంత్రి శ్రీ ధార్ మరో రెండు రోజులవరకు ఢిల్లీలో వుంటారు.

గణపతి విసర్జన ఉత్సవం సందర్భంగా పూనాలో జరిగిన ఈ రేగింపు రద్దీలో ఒక బాలిక మరణించింది. 6 గురు గాయపడ్డారు.

శాంతియుత పద్ధతుల ద్వారానే భారత-పాక్ వివాద పరిష్కారం

రాజ్యసభలో విదేశాంగ విధానంపై చర్చకు శ్రీ స్వరణ్ సింగ్ సమాధానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

పాకిస్తాన్‌తో నిర్యుద్ధసంధి చేసుకోడానికి భారతదేశం సిద్ధంగా ఉందని అనేక పర్యాయాలు తెలియజేసిందనీ, ఉభయదేశాల మధ్య విభేదాలను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలనే విధానం కొనసాగుతుందనీ విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు విదేశాంగ విధానంపై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానం యిస్తూ అన్నారు

అనేక సంవత్సరాలుగా నెహ్రూ అవ్యర్థాన అనుసరించిన శాంతియుత సహజీవన, తాటస్థ్య విధానం సరియైనదని మన జాతీయదృక్పథం నుండి, ప్రపంచ శాంతి సంరక్షణ దృక్పథం నుండి రుజువు అయిందని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

కష్టమైనదే అయినప్పటికి భారత - పాకిస్తాన్ మిత్రత్వం అత్యంత అభిలషణీయమైనదనీ అన్నారు.

భారత-చైనా సరిహద్దు వివాదం గురించి మాట్లాడుతూ కొలంబో ప్రతిపాదనల ప్రాతిపదికపై సంభాషణలు ప్రారంభించడానికి ఇక చొరవ చైనా నుండే రావాలని అన్నారు.

ఈ విషయంలో మనం అనేక పర్యాయాలు చొరవ తీసుకున్నాం. లడక్ ప్రాంతంలోని నిర్జన సైనిక మండలంలో స్థావరాలను ఉపసంహరించుకునే ప్రాతిపదికపై సంభాషణలకు సంసిద్ధమని చెప్పి వెనుకంజవేయటం కూడా కల్గి చాం అన్నారు

ప్రభుత్వ విదేశాంగ విధానానికి సభ్యులు తమ చర్చలో స్థూలంగా తమ ఆమోదాన్ని తెలియజేశారు చర్చ 7 గంటలసేపు సాగింది. కమ్యూనిస్టు సభ్యులు, కొందరు ఇండిపెండెంటు సభ్యులు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి ప్రభుత్వ విధానాన్ని సభవారు ఆమోదించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ తన సమాధానంలో ఇలా అన్నారు:

'చైనా, పాకిస్తాన్‌ల విషయంలో ప్రభుత్వం అవలంబించబడుతున్న విధానాలను కమ్యూనిస్టులు అటు చైనా వైపూ యితరులు యిటు పాకిస్తాన్ వైపూ లాగినా-ఏ మాత్రం మారవు.

పోటీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. రామమూర్తి చైనాతో రాజకీయ ఒప్పందం కుదుర్చుకునే దుకు సంభాషణలకై భారతదేశమే చొరవతీసుకోవాలని వాదించడం విచారకరం శ్రీ పి. రామమూర్తి తన దేశభక్తి కర్తవ్యాన్ని ఈ విషయంలో మనం చేసుకోవలసిందిగా కోరుతున్నాను ముఖ్యమైన సమస్యలపై పార్టీ దృష్టిని అధిగమించి జాతీయప్రయోజనాల దృష్ట్యా ఆలోచించాలని కోరుతున్నాను

సింహళంలోని భారతీయులు

సింహళంలోని భారతీయుల సమస్యగురించి చర్చించడానికి అక్టోబరు గ్లర్గవారంలో సింహళ ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకె ఢిల్లీ రానున్నారు. భారత-సింహళ ప్రధానులిద్దరూ ఈ సమస్య విషయంలో ఉభయదేశాలు ఎదుర్కొన్న యిబ్బందులను చర్చిస్తారు న్యాయమైన, గౌరవప్రదమైన, పరిష్కారమార్గం ఉభయులకూ అంగీకారయోగ్యంగా ఉంటుందని భావిస్తున్నాము '

అంతకుముందు జరిగిన చర్చలో బర్మాలోని భారతీయులు ఎదుర్కొన్న యిబ్బందులు గురించి సభ్యులు మాట్లాడినదానికి సమాధానంచెబుతూ తాను ఇటీవల బర్మా సందర్శించాననీ, బర్మాలో వర్తకాన్ని జాతీయంచేయడంలో జాతివివక్షా దృష్టి ప్రాతిపదికపై వారలా చేయలేదని తాను సంతృప్తి చెందుతున్నాననీ శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

బర్మాలో నెలకొల్పబడుతున్న సామాజిక విధానంతో సహకరించుకూ బర్మాలో ఉండదలచినవారికి తప్పక తాము స్వాగతం యిస్తామనీ, సహకరిస్తామనీ బర్మా అధికారులు చెప్పినట్లు తెలియజేశారు. బర్మాలోని భారతదేశం బయలుదేరి వస్తున్నవారు కొన్ని చిక్కులకులోనవుతున్నమాట నిజమేననీ, బహుశా ఉభయ దేశాలలోని వారి యిబ్బందులనుకూడా దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుందనీ, అధికార స్థానాలలో ఉన్నవారు త్రాంశుత్పత్తికరమైన పద్ధతులు తీసుకోవడానికి ప్రయత్నించాలనీ అన్నారు.

త్వరలో జరుగనున్న తటస్థరాజ్యాల మహా

(మిగతా 2 వ పేజీలో)

నాగభూమి ప్రత్యేక దేశమట: విద్రోహ నాయకుల ప్రసంగాల ధోరణి

కోహిమా, సెప్టెంబరు 23

నాగభూమిని ప్రత్యేక దేశంగానే తాము పరిగణిస్తున్నామని, తమచుట్టూగల దేశాలతో ఇరుగుపొరుగు సత్సంబంధాలను ఏర్పరచుకోవాలనికోరు కొంటున్నామని నాగా ప్రవాస ప్రభుత్వానికి విదేశాంగ మంత్రిగా చెప్పుకొంటున్న ఇసాక్ స్యూ నేడిక్కడ పత్రికలవారితో సంభాషిస్తూ చెప్పారు

నాగభూమిలో శాంతినెలకొన్న తిదనంతరం భారత ప్రభుత్వం తన రక్షణ బలగాలన్నింటినీ ఉపసంహరించుకొని తమను వదలిపోగలదని తాము ఆశిస్తున్నామనికూడా అతను చెప్పారు

ఇసాక్‌స్యూ పత్రికలవారితో సంభాషించే టప్పుడు 'బ్రిగేడియర్' అని చెప్పుకొంటున్న తినొలీకూడా ఉన్నారు

విదేశీ పాత్రికేయులతోసహా పత్రికలవారందరూ నాగభూమిలో వర్యటించి అక్కడ పరిస్థితిని విస్పష్టీకరంగా వివేదించడానికి వీలు కలిగించాలని తాము కోరుతున్నామని కూడా ఇసాక్‌స్యూ చెప్పారు నాగభూమి శాంతి సంధానణల ప్రధాన సమావేశం నేడు ముగిసింది.

ఈ సమస్యకు పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి ఈ సమావేశాన్ని సాధ్యమైనంతవరకూ ఉపయోగించుకోవాలనే ఆశాభావం ఇరువర్గాలలో వ్యక్తమైందని పి. టి. ఐ. విలేకరి రాస్తున్నారు

శాంతిసంభాషణలుతిరిగిరేపుకొనసాగుతాయి శాంతి యత్నాలదాకానికి నాగాభూమిలోని బాప్టిస్టు చర్చి నాయకులకు నాగా ప్రవాస ప్రభుత్వ గవర్నరుగా, చెప్పుకొంటున్న శ్రీ షెహయారీ దన్యవాదాలు తెప్పారు. వారి అహింసామృతి, సహకారం ద్వారానే యుద్ధవిరమణ జరగాలన్న చిరకాలవాంఛ కొన్నిరోజులక్రితం నెరవేరిం దన్నారు.

ప్రస్తుత ఈ సమావేశంద్వారా ఉద్రిక్తత నడలించే వాతావరణాన్ని తాము కల్పించగలమనే ప్రగాఢవిశ్వాసం తమకున్నదని, ఇది నాగభూమి, భారత ప్రజలకు అత్యవసరమైనదిగా ఆగ్నేయాసియాలో ఉద్రిక్త పరిస్థితిని తగ్గించడానికి కూడా దోహదకారి కాగలదని కూడా ఆయన చెప్పుకొన్నారు. షెహయారీ ఇంకా ఇలా అన్నారు: మీ ప్రభుత్వం ఇంతవరకూ వివిధదేశాల మధ్య శాంతియుత సహజీవన విధానాన్ని ప్రకటించింది. వివిధ సందర్భాలలో ప్రపంచశాంతిని పెంపొందించేందుకుకూడా పనిచేసింది. అందువల్ల మా దేశానికి సంబంధించి కూడా భారత ప్రభుత్వం ఇదే విధానాన్ని అనుసరిస్తుందని మేము నమ్ముతున్నాం. ఇలా చేస్తే ప్రపంచంలోని ఈ భాగంలోశాంతి వర్ధిల్లగలదు యుద్ధవిరమణ ఒప్పందానికి మేము పూర్తిగా కట్టుబడి వుంటామని మేము ప్రతిజ్ఞచేస్తాం. మీనుండికూడా ఇలాంటి ప్రతిజ్ఞలే వాంఛిస్తున్నాము మా చర్చలు ఆయప్రదం కాగలదని మేము నమ్ముతున్నాము.

ఈ చర్చలు ఆశాంతికంగా జరిగాయి. నాగాభూమి ప్రభుత్వం ఈ చర్చలలో పాల్గొనడం వల్ల కూడా నిర్విఘ్నం బృందపు అత్యంత రాన్ని తెలియజేసింది. ఈ సంభాషణ ఏమైనప్పటికి ఈ సమస్య పరిష్కారం

(మిగతా కీవ పేజీలో)

బెంగాల్ శాసనసభలో ప్రతిపక్షాల వాకౌట్

రాష్ట్ర వ్యాపితంగా జరిగిన వామపక్షాల నాయకుల అరెస్టుకు నిరసన

కలకత్తా, సెప్టెంబరు 23

కొంతమంది శాసనసభ్యులతో సహా రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న అరెస్టులపై ప్రభుత్వాన్ని ప్రకటన చేయమని కోరడానికి స్పీకర్ నిరాకరించిన ఫలితంగా పశ్చిమ బెంగాల్ శాసనసభనుండి ప్రతిపక్ష సభ్యులందరూ నేడు వాకౌట్ చేశారు

సెప్టెంబరు 25 వ తేదీన జరుగనున్న దేశవ్యాపిత హర్తాళ్‌ను విచ్ఛిన్నం చేయడానికి వామపక్షాలకు చెందిన నాయకులను కార్యకర్తలను అరెస్టుచేసి నిర్బంధంలో పెట్టడానికి బెంగాల్ ప్రభుత్వం పూనుకున్నది

శాసనసభ స్పీకర్ చేసిన ప్రకటనను బట్టి ఇప్పటికి 11 మంది శాసన సభ్యుల్ని రక్షణ చట్టం 30 వ నిబంధనక్రింద అరెస్టు చేసి నిర్బంధంలో వుంచారు అరెస్టు కాబడినవారిలో ఫార్వర్డు బ్లాక్ నాయకుడు శ్రీ హేమంతబోస్ కూడా వున్నారు.

నిన్నజరిగిన అరెస్టులగురించి చర్చించాలని వచ్చిన 5 వాయిదా తీర్మానాలను తాను నిరాకరించుతున్నానని స్పీకర్ ప్రకటించిన క్షణంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడడానికి లేచి నిలబడ్డారు

ఈ సందర్భంలో బయలుదేరిన కలవరాన్ని ఆపుచేయడానికి స్పీకర్ పతమతమయ్యారు కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ సనత్‌రాయ్ ప్రతిపక్ష నాయకుడు జ్యోతిబాసు ఆర్.యస్ పి గ్రూపు నాయకుడు యస్ భట్టాచార్య, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ కె భట్టాచార్య శ్రీ బరిదాస్ మహాపాత్ర (యస్ యస్ పి) శ్రీ విజయసెన్‌గుప్త (ఇ డి పి డె ట్) తదితరులు ఒకరితర్వాత ఒకరు ప్రభుత్వాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు

రాజ్యాంగ విరుద్ధమయిన రక్షణ నిబంధనల క్రింద వామపక్ష నాయకుల్ని, కార్యకర్తల్ని అరెస్టుచేయడం ఎంతవరకు సబబని అడిగారు

సెప్టెంబరు 20 హర్తాళ్ విషయమై ప్రధాన మంత్రి చేసిన ప్రకటనను గురించి కొందరు

(మిగతా 5వ పేజీలో)

కృతజ్ఞత

శ్రీమతి పచ్చవ వెంకటసుబ్బమ్మ 16-9-1964వ తేదీన పరమపదించినారు

ఈ సందర్భంలో సామభూతి సందేశములు పంపిన మిత్రులకు, బంధువులకు మా కృతజ్ఞత

పెద్దకర్మ 26-9-64' వ తేదీ శనివారం విజయవాడలో జరుపబడును.

శ్రీమతి,
పచ్చవ పాపయ్య,
కాట్రగడ్డ వెంకటలక్ష్మమ్మ,
పర్వతనేని నాగరత్నమ్మ,
ముప్పా చంద్రవదనాదేవి.

అధికధరలకు నిరసనగా
దేశవ్యాపిత హర్తాళ్ నేడే



విశాలాంధ్ర

ఆహారధాన్యాల బోకువ్యాపారాన్ని జాతీయం చేయటం తక్షణ కర్తవ్యం

అందుకు ప్రజలంతా ఆందోళనచేయాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం విజ్ఞప్తి

ధాన్య వ్యాపార కార్పొరేషన్ నిర్మాణాన్ని ప్రభుత్వం తలపెట్టింది కాని తగిన పరికరాలు లేవనే పేరుతో, మార్కెటులో గుత్త కొనుగోలుదార్లకే హెచ్చు అవకాశం వదలింది ఇట్టి నామమాత్రపుచర్యల ద్వారా ఆహార సమస్య పరిష్కారం కాదు తనుక చట్టావ్యాపారాన్ని పూర్తిగా ప్రభుత్వం నిషేధించాలని బోకు ధాన్య వ్యాపారాన్ని మొత్తంగా ప్రభుత్వమే నిర్వహించాలనే కోర్కెలపై ప్రజానీకం ఆందోళన చేయాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ఆ తీర్మానంలో ఇలా ఉంది:

ఆహార ధాన్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలనే ప్రతిపాదనను సిద్ధాంతరీత్యానూ, ఆచరణలోనూకూడ ఆమోదించి దాలాకాలం అయింది. గతంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్యం కొనుగోలు చేశాయి. కాని రైతులను చీల్చి, తూస్వాములనుంచీవంటను కొనేసేటందుకు గుత్త వ్యాపారులకు అవకాశం వదలి పెడుతూండడంచేత ప్రభుత్వం వెనకంజ వేయవలసివచ్చింది గుత్త వ్యాపారులు విధించిన షరతుల ప్రకారం కొనుగోలు సాగిందవలసివచ్చింది.

ప్రభుత్వం ఆహార ధాన్యాల కార్పొరేషనును ఏర్పరుస్తుందని, దాని ద్వారా ఆహార ధాన్యాలను మార్కెట్టులో కొంటుందనీ కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు. ఆహార ధాన్యాల గుత్తవ్యాపారాన్ని ప్రభుత్వంతీసుకోవాలనే డిమాండును కొంత వరకు అంగీకరించినట్లే.

లోపభూయిష్టమైన ప్రతిపాదన

ప్రభుత్వ ప్రతిపాదన చాలా లోపంతో కూడుకొన్నది. దానిలో కొన్ని ముఖ్యమైన మార్పులు తెచ్చి, ప్రజాతంత్రయుతంగా అమలు జరిపితే తప్ప, బ్యాంకర్లూ, గుత్తదార్లూ దానిని తూట్లు పొడిచేస్తారు.

1964 జనవరిలో ఆహార ధాన్యాల కార్పొరేషను ఏర్పరుస్తాడు అది కొంత ధాన్యం మాత్రమేకొంటుంది. తక్కినదంతాగుత్తవ్యాపారులుకొనుక్కోవచ్చు దొంగ నిల్వదారుల మీద తేదలిచిన ఈ ఒత్తిడి నిండు మనస్సుతో చేస్తున్నది కాదు. కొనేటందుకు ఏర్పాట్లు లేకపోవడమూనివలను పోసేటందుకు గోదాములులేకపోవడమూ కారణాలని ప్రభుత్వం చెపుతూంది.

ఈసేళ దేశంలోని వ్యాపార కేంద్రాలన్నీ గుత్తవర్తకుల చేతులలో వున్నాయి రైతులతోవారికి విశేషంగా సంబంధాలున్నాయి రైతులు దారిద్ర్యం కొద్దీ పంటకోతకురాకుండానే అమ్మేసుకొంటారు. వర్తకులు కొనేస్తారు వాళ్ళ ముందర అధికార యంత్రం ఏమీ చెయ్యలేదు నిజమే రెండో వేపున ప్రభుత్వం గోదాములు నిర్మించాలనే పథకంకూడా చురుగ్గా నడవడం లేదు

అయితే బ్యాంకర్లకూ, గుత్తవ్యాపారులకూ తలఒగ్గడం పరిష్కారమార్గం కాజాలదు. ప్రభుత్వం ఇప్పుడు వచ్చిన వంటను కొనబోవడం లేదనడంతోనే దరలు పెరిగి పోతున్నాయి వర్తకులు ప్రభుత్వానికి నష్టపోయిలా, ధరలూ నిషయమై మరో చిక్కు తప్పించుకోవాలి

8. ఆహారధాన్యాల వ్యాపారానికి బ్యాంకులిచ్చే అడ్వాన్సులను వెంటనే నిలిపివెయ్యాలి ఈ వంటకూ, వచ్చేన టకూ ఏ కారణం చూసి అడిగినా వ్యక్తులకు పెక్యూరిటీలు లేకుండా ఇచ్చే అప్పుల్ని బ్యాంకులు ఇవ్వకుండా నిషేధించాలి ధాన్యం కొని నిలవ చేసేటందుకు గల లొసుగుదారులన్నీ మూసేటందుకు ఇలాకొన్ని చర్యలు తీసుకోవలసివుంటుంది

10. 500 కుటుంబాలకొకటి చొప్పున పట్టణాలూ, పల్లెలూ అన్నిచోట్లా చౌకడిపోలు తెరవాలి వాని ద్వారా ఆహార పదార్థాలూ యితర అవసర వస్తువులూ ప్రజలకు అందచెయ్యాలి. న్యాయమయిన లాభం ఇచ్చి చిల్లర వర్తకులద్వారా ఈ దుకాణాలను నిర్వహించాలి.

11. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తమ తమ వుద్యోగులకు ఆయా ప్రభుత్వ శాఖలు నిర్వహిస్తున్న దుకాణాలద్వారా తక్కువధరలకు ఆహారాలు వస్తువులను సరఫరా చేయాలి.

12. అదేవిధంగా త్రివర్ణ సమావేశంలో అంగీకరించిన మేరకు ప్రైవేట్ యజమానులు కూడా తమ తమ వుద్యోగులకు తక్కువ ధరలకు ఆహారావసర వస్తువులను అందచేయించేటందుకు దుకాణాలను నడిపించేటట్లు చేయాలి.

13. పైన చెప్పిన దర్యలను అమలు జరపడంలో కోడ్రదేటందుకు అభివృద్ధికర పార్టీలకూ, ప్రజా సంస్థలకూ ప్రాతినిధ్యంగల ప్రజా ఆహార సలహాను ఏర్పరచాలి

ప్రచారం ప్రారంభించాలి

ఈ విధానాన్ని బలపరిచే అభివృద్ధికామాముక ప్రజాతంత్ర పార్టీలూ, సంస్థలూ ఏకమయి గ్రామాలలోనూ, మార్కెటులలోనూ ప్రచారం సాగించాలి.

* ఇది ప్రభుత్వ వ్యతిరేకమైనదికాదు ప్రజల ఆహారానికి సంబంధించిన ఈజాతీయ విధానాన్ని అమలుజరిపేటందుకేది ప్రభుత్వానికి శక్తినిస్తుంది. కాని కుక్క కాంగ్రెసు కార్యకర్తలూ, గ్రామాలలో పలుకుబడిగల నాయకులూ తమ ఎనికి మొదట వుద్యమి చాలి

* ప్రభుత్వం యొక్క ఆహార ధాన్యాల కార్పొరేషన్‌కు ధాన్యం అమ్మడం దేశభక్తి యుత మయిన కర్తవ్యమనీ, అలా చేయడం తమకు, ప్రజలకు, దేశానికీలాభకరమనీ రైతులకు వారు నచ్చచెప్పాలి.

* ఏదో ఒక ఐక్యసంఘ తరపున పార్టీ పేర్లూ, బోటీలు లేకుండా ప్రజా వలంటీర్లను సమకూర్చాలి. రైతుకు దర సరిగా గిట్టుబాటు అయ్యేలాగ, అంత సహకార్యాన్ని నిర్వహించేటందుకు కావలసిన యంత్రాంగం లేని లోటు పద్దుబాటు అయ్యేలాగ ముఖ్యంగా బ్యాంకర్లు గుత్తవ్యాపారుల ఏజంట్లూ జరిపే నష్టకర దర్యలను అధిగమించేలాగ వాడు కోడ్రదవలసి వుంటుంది

* ఫ్యాక్టరీల కార్మికులు తమ యూనియన్ల నాయకత్వాన తమ జీతంలోంచి పెలవులలో వారం పనిరోజులు కేటాయించుకొని, గ్రామాలకు వెళ్ళాలి ఈ ప్రచారంలో పాల్గొని గుత్త వ్యాపారస్తుల్ని ఓడి చాలి. ప్రభుత్వపు ధాన్యం కొనుగోలు విజయం పొందేటందుకు రైతుకు సరియైనధర కిటుబాటు అయ్యేటందుకూ, పట్టణాలకు ఆహారం సరఫరా అయేందుకూ కృషి చేయాలి.

ఈప్రచారంలో కోడ్రదడమూ ప్రకటనలు వేయడమూ ఒక జాతీయ బాధ్యతగా నిర్వహించాలని అన్ని పత్రికలకూ విజ్ఞప్తి చేయాలి

ఈ ప్రచారంలో కమ్యూనిస్టుపార్టీ తన వంతు కర్తవ్యాన్ని నిర్వహించడానికి సిద్ధంగా వుంది. ఇతరులతో కలసి పనిచేస్తుంది. రాజకీయ వినాదాలు మొదలయినవాని సమస్య తీసుకు రాకోడు పార్టీలో బాధ్యతతో పనిచేసే కార్యకర్తలను ఇతరులతోపాటు ప్రచారానికి పంపుతుంది ఇతర పార్టీలు, సంస్థల కార్యకర్తలందరితోపాటు వారు కూడా గ్రామాలలోని ఉదారవంతులయిన రైతుల అభిప్రాయాన్నీ, మా సానుభూతిపరుల అభిప్రాయాన్నీ, స్వీకరించవలసివస్తేనూ

జాతీయ కర్తవ్యం

ప్రభుత్వముకేకాదు దీనిని జాతీయ కర్తవ్యంగా, యావన్మంది ప్రజల జీవితానికి అతి ప్రధానమయినదిగా, ప్రజలు ఆహారాన్నీ, రైతులు కష్టాన్నీ తమ ధనార్జనకూ అధికారానికీ వుపయోగించుకొనే అధిక లాభార్జన ఎగులయిన గుత్తదారులను అణచిపెట్టేటందుకు అవసరమయిన కర్తవ్యంగా భావించే ప్రజాతంత్ర వాదులందరూ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తుంది. ప్రజలకు అందచేసేటందుకుగాను ప్రభుత్వం చేతిలో సదుపు వుండాలనీ, వుత్పత్తి దారులు సరియైన ధర కిట్టాలనీ కోరే వారందరికీ ఈ కార్యక్రమాన్ని సూచిస్తుంది.

పార్టీ సభ్యులందూ ఈ ప్రతిపాదనను ప్రచారం చేయవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకార్యనిర్వాహకవర్గం ఆదేశిస్తూంది కాంగ్రెసువాదులకు, ఇతర పార్టీలలోని మిత్రులకు దానిని నచ్చచెప్పండి, దానినీ, ఇతర ప్రతిపాదనలనూ చర్చించేటందుకు ఆహార సభలు ఏర్పరచండి గుత్తవ్యాపారుల దొంగ నిల్వదారుల ఒత్తిడికి లొంగిపోకుండా దేశ ప్రయోజనాలకు నష్ట కలిగించకుండా, ప్రభుత్వం వ్యవహరించేటట్లు చేయడానికి తీసుకోవలసిన దర్యలకుకూడా పూనుకోవాలి.

గుత్త వ్యాపారులూ, బ్యాంకర్లు, తూస్వాములు, దొంగనిలవదారులు దేశ వ్యతిరేకంగా సాగించే కుట్రలను భగ్నపరచాలంటే ప్రజలను సమీకరించడమే మార్గం.

మహాత్మాగాంధీ జన్మదినం అయిన అక్టోబరు 2 న ఆహారధాన్య వ్యాపార జాతీయకరణ దినోత్సవంగా పాటించి బహిరంగసభలూ జరపవలసిందిగా కేంద్ర కార్యనిర్వాహకవర్గం కార్మికులకు, రైతులకు మధ్యతరగతి ఉద్యోగులకు, ఇతర పీడిత ప్రజలకు విజ్ఞప్తి చేస్తూంది.

ఈ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించవలసిందిగా పార్టీశాఖలన్నింటికీ కేంద్ర కార్యనిర్వాహకవర్గం ఆదేశిస్తూంది.

నేటి హర్తాళ్ సందర్భంలో:

విజయవాడ-కొత్తపేట-వేణుగోపాలస్వామిచౌక్‌లో

25-9-64 [రాత్రి 9 గంటలకు] శుక్రవారం

పట్టణ కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన

బహిరంగసభ

ఉపన్యాసకులు:

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి (ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి)

శ్రీ నల్లమల గిరిప్రసాద్ (శాసనసభ్యులు, అమ్మంతిల్లా కమ్యూనిస్టు నాయకులు)

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు (విశాలాంధ్ర ప్రధానసంపాదకులు)

ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ మహాసభల కార్యక్రమం

ప్రదేశ్ కార్యదర్శివర్గ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 24

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం క్రింది ప్రకటన చేస్తున్నది:

అఖిల భారత పార్టీమహాసభ డిసెంబరు 10 వ తేదీనుండి బొంబాయిలో జరుగుతుంది.

దీన్ని దృష్టిలో పెట్టుకొని మన ప్రదేశ్, జిల్లా మహాసభలు పూర్తిచేయడానికి ఈ క్రింది కార్యక్రమం ప్రకటిస్తున్నాం:

ప్రదేశ్ మహాసభ నవంబరు 18 నుండి 22 వరకు గుంటూరులో జరుగుతుంది.

నవంబరు 24 నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రారంభం కానున్నది. ముఖ్యమైన బిల్లులు సమావేశాలలో చర్చకు రానున్నాయి ఇందువల్ల పార్టీ ప్రదేశ్ మహాసభను 22 వ తేదీన తప్పక పూర్తిచేయాల్సి వుంది.

జిల్లా మహాసభలు అక్టోబరు నెలాఖరులోగా పూర్తికావాలి జాతీయసమితి సమావేశం అక్టోబరు29వ తేదీసుండినవంబరు 6వరకూ కేరళలో జరుగుతుంది. 27 వ తేదీ బయలుదేరితేతప్ప జాతీయ సమితి సభ్యులు కేరళ చేరుకోలేరు కాబట్టి అక్టోబరు 27 తర్వాత జరిగే జిల్లా మహాసభలకు జాతీయసమితి సభ్యులెవరూ హాజరుకాలేరు.

అక్టోబరు 15, 16 17, తేదీలలో ప్రదేశ్ కార్యవర్గం హైదరాబాదులో సమావేశం అయి మహాసభకు రిపోర్టును తయారు చేస్తోంది.

తాలూకా మహాసభలు వైతం ఈ పరిమితి దృష్టిలో వుంచుకొని పూర్తి చెయ్యాలి

ప్రదేశ్ మహాసభకు 2, 3 రోజులు ముందు ప్రదేశ్ సమితి సమావేశం జరుగుతుంది.

తాలూకా మహాసభలు, ప్రతినిధుల సమావేశాలుగా కాక, సర్వసభ్య సమావేశాలుగా జరపవచ్చని కేంద్ర కార్యవర్గం తీర్మానించింది. సభ్యత్వం రెండు వందలలోపు వున్న తాలూకాలలో అది సాధ్యం. కాని, అయిదు వందలూ, వెయ్యి సభ్యత్వం గల తాలూకాలు కూడా మన రాష్ట్రంలో వున్నవి. అట్టిచోట్ల ప్రతినిధుల సమావేశం జరపటమే సాధ్యం.

దాదాపు రాష్ట్రంలోని అన్ని తాలూకా, జిల్లా మహాసభలు ఒకేనెలలో జరగవలసిన వస్తున్నది. అందుచేత తాలూకా మహాసభకు ప్రదేశ్ సెక్రటేరియట్ సభ్యులెవరైనా పాల్గొనడం జిల్లా సభల తేదీలు ముందుగా సెక్రటేరియట్‌తో చర్చించి ఏర్పాటు చేసుకుంటే తప్ప, అన్నీ ఒకే వారంలో ఏదో ప్రమాదం ఉన్నది అలా ఒకే వారంలో పడితే కొన్నిటికి సెక్రటేరియట్ సభ్యులు హాజరుకావడం సాధ్యపడదు.

పై కార్యక్రమాన్ని అనుసరించి జిలా కమిటీలు తమ మహాసభలను పూర్తిచెయ్యాలని కోరుతున్నాం.

తూర్పు పాకిస్తాన్‌లో విద్యార్థుల ఆందోళన

కరాచీ, సెప్టెంబరు 24

తూర్పు పాకిస్తాన్‌లో యిటీవల జరుగుతున్న విద్యార్థుల ఆందోళన సాకుతో ఆ రాష్ట్రంలో బుల్నా నగరంలో నిన్నటి నుండి అధికారులు కర్ఫ్యూ విధించారు.

నిన్న బుల్నా వీధుల్లో విద్యార్థి ప్రదర్శకులకూ పోలీసులకూమధ్యజరిగిన పోరాటంలో 30 మందికిపైగా పోలీసులు దెబ్బలు తిన్నారని అధికారులు చెప్పుతున్నారు విద్యార్థులు ఐదు గురికి మాత్రమే గాయాలు తగిలాయట!

30 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

స్వరణ్ సింగ్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

సభలో భారతదేశం పాల్గొనే విషయమై సభలో సాధారణ అభిప్రాయం లభించిన విషయాన్ని తాను గమనించానని అంతర్జాతీయ శాంతి, తదితర బృహత్ సమస్యల గురించి ఈ సమావేశం చర్చించినప్పటికీ పరస్పరం అనేకదేశాలు తమ తమ సమస్యలు చర్చించుకోడానికి కూడా అవకాశం ఉంటుందని అన్నారు. నిరంతరం పరిణామం చెందే అంతర్జాతీయ రంగంలో 'తాటస్థ్యం' అనే పేరిటో నిర్దిష్టంగా నిర్వచించడం దాని నిజస్వరూపాన్ని విశదీకరించడం ఈ మహాసభ ముఖ్య కర్తవ్యాలలో ఒకటి' అన్నారు.

శ్రీకంసారి జరిగిన కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో భారత ప్రతినిధులు అవలంబించిన వైఖరిని శ్రీ స్వరణ్‌సింగ్ సమర్థించారు ఆ సమావేశానంతరం జారీచేసిన ప్రకటన గురించిన వివాదాన్ని కాస్త తంగా సమాప్తం చేయాలన్నారు

"సమావేశంలో కాశ్మీర్ గురించి అసలు చర్చించలేదు" అన్నారు.

కామన్వెల్త్ సెక్రటేరియట్‌ను నెలకొల్పే విషయమై శ్రీ ఎస్ ఎస్ మిశ్రా లేవదీసిన అభ్యంతరంగురించి మాట్లాడుతూ ఈ విషయం ఇకా చాలా ప్రాథమిక దశలో ఉందనీ, అధికారస్థాయిలో కొన్ని సంభాషణలు ఇకా జరగవలసిఉన్నాయనీ అన్నారు. ఈ సెక్రటేరియట్ నిర్మాణం గురించి ఎట్టిభేదభావం దేశాలకూ రావులేకుండా చూస్తామని అన్నారు. కామన్వెల్త్ సంబంధాలు లాంఛన ప్రాయమైన వనీ, ఈ సంబంధాలను వాస్తవ సంబంధాలు చేసే యత్నం కామన్వెల్త్ రాజ్యాల సమిష్టితత్వానికి ఏ మాత్రం మేలు చేకూర్చదని అన్నారు.

దేశవ్యాపిత హర్తాళ్

పట్లు జనసంఘ్ వ్యతిరేకత

పూనా, సెప్టెంబరు 23

సెప్టెంబరు 25 వ తేదీ దేశవ్యాపిత హర్తాళు భారతీయ జనసంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ గట్టిగా వ్యతిరేకిస్తూ నే దిక్కుదోచక ప్రకటన చేశారు.

దేశంలో అరాచకత్వాన్ని ప్రేరేపించడానికి కమ్యూనిస్టులకుట్రగా సెప్టెంబరు 25 హర్తాళ్‌ను ఆయన వర్ణించారు.

నే దిక్కుదోచక పత్రికా గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులకు, సంయుక్త సోషలిస్టుపార్టీలో ఒక వర్గానికి మధ్య జరిగిన అపవిత్ర కలియిక ఫలితమే ఈ కార్యక్రమమని ఆయన అన్నారు

హర్తాళ్‌ను 'సవాలుగా' పరిగణించాలట! తిమ్మారెడ్డి ధోరణి

హైదరాబాద్, సెప్టెంబరు 23

సెప్టెంబరు 25 న తలపెట్టిన దేశవ్యాపిత హర్తాళ్ ప్రభుత్వానికే గాక, తమకు కూడా ఒక సవాలుగా ప్రజలంతా పరిగణించాలంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ప్రమాదం గురించి తెలిసిన "జాతీయ తత్వం" గల్గిన అనేక రాజకీయ పార్టీలుకూడా ఈ సందర్భంలో "జాతి వ్యతిరేక" పార్టీలతో చేతులు కలపటం దురదృష్టకరమని ఆయన అన్నారు.

చైతన్య వంతుడైన ప్రతి శ్రీ పురుషుడు, యువకుడు, విద్యార్థి ముందువచ్చి భారత ప్రజలను మీరు వ్రక్కదూడలు ఎట్టిదశలోనని ఈ ఉద్యమానికి కారకులయినవారికి తెలిసేటట్లు చేయాలని అన్నారు. ప్రజాభిప్రాయం మీ వెనుక లేదని ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న పార్టీలకు తెలియజేయాలని ఆయన కోరారు

తెల్లచెరి గోదాముల సోదా

తెల్లచెరి, సెప్టెంబరు 24

తెల్లచెరి తహసీల్దార్ తన సిబ్బందితో సహా వచ్చి నిన్నరాత్రి యిక్కడి గోదాములు కొన్నింటిని తనిఖీ చేశారు.

నిన్నటగలు గోదాముల ముందు పెద్ద ఆహార ప్రదర్శన జరిగింది. వేలాది ప్రజలు వాటి ముందు మూగి తమకు నియ్యం అమ్మిందమని గోదాము యజమానులను డిమాండు చేశారు.

నెలూరులో తిండి గింజలకు కటకట

అటు మద్రాసుకు, ఇటు హైద్రాబాద్‌కు రవాణాకాగా, స్థానిక మార్కెట్లో కొరత

నెల్లూరు, సెప్టెంబరు 24

ప్రజలకు ఆహారధాన్యాల సరఫరా బాధ్యతను ప్రభుత్వం వదులుకుందని చెప్పడానికి నెల్లూరులో వ్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని ఉదాహరణగా చెప్పవచ్చు. ఏనాటినుంచో ప్రభుత్వం నిర్ణయించిన దరలకు మార్కెట్లో నియ్యం దొరకడంలేదు. చీకటిమార్కెట్లో కిలో 90 పైసలకు నియ్యం అమ్ముతున్నారు సామాన్యప్రజలు కొనుక్కోలేకఅలమటించుచున్నారు గోధుమలు గోదామునుండి. నూక అసలు దొరకడంలేదు బ్లాక్‌మార్కెట్లోహెచ్చురేట్లకు మాత్రం దొరుకుతున్నాయి

అధికారులు స్థానిక మార్కెట్టుకు నియ్యం సరఫరా చేసే విషయం బాధ్యత వహించడంలేదు. ఆంధ్రరాజధాని నగరమైన హైదరాబాద్ నగరంలో నియ్యం కొరత తీర్చడానికి ఇక్కడ నుండి సుమారు 2 వేల టన్నుల నియ్యం సంపడానికిమాత్రమే పొరసరఫరా అధికారులు శ్రద్ధ చూపుతున్నారు.

మరోవైపు మద్రాసుకు కూడా ధారాళంగా నియ్యం సరఫరా అవుతున్నాయి. మొలకొలుకుల ధాన్యం పుట్టిరు 425 వరకు వర్తకులు కొని మద్రాసుకు సంపుతున్నారు.

నియ్యం, గోధుమలకు ఎప్పుడైతే కరువు ఏర్పడిందో కాఫీ హోటళ్ళలో తినుబండారాల ధరలుకూడా పెంచివేస్తున్నారు. వచ్చే నెల ఒకటవతేదీనుండి ఇడ్డెధర 7 పైసలనుండి 10 పైసలకు, కాఫీ 18 పైసలనుండి 20 పైసలకు పెంచుతారట మానెలు, మిర్చి వస్తువినుసులు అన్నిటిధరలు సుమారుగా 50 వంతులు పెరిగాయి పేద, మధ్యతరగతి ప్రజలు హాహాకారాలు చేస్తున్నారు.

ఆంధ్రనుండి మైసూర్‌కు రోజూ 5 వేల బస్తాల బియ్యం

బెంగుళూరు, సెప్టెంబరు 24

మైసూరు రాష్ట్రంలో 25వేల క్వింటాల్స్‌కు మించి ఆహార ధాన్యం లేదని బోకు వ్యాపారవర్గాలు సృష్టించిన పుకార్లకు ఆధారం లేదని రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప నిన్న యిక్కడ పత్రికలవారితో చెప్పాడు.

రాష్ట్రంలో ఒకటిన్నర లేదా రెండు మాసాలకు సరిపోయేటంత నియ్యం వుంది. ఆంధ్ర ప్రదేశ్ నుండి రోజుకు 5 వేల బస్తాలచొప్పున నియ్యం వస్తున్నవని ఇది మనకు ఒకరోజుకు సరిపోతుంది అని ఆయన చెప్పారు.

తమ వద్ద ఆయన పాత్రికేయులకు కొన్ని ప్రభుత్వ గోదాములనూ, బోకు వ్యాపారస్థుల గోదాములలోనూ వున్న నియ్యం నిల్వలనూ ప్రత్యక్షంగా చూపాడు.

బోకు వ్యాపారస్థుల ఆశోసియేషన్‌వంటి బాధ్యతాయుతమైనసంస్థలునిరాధారమైనపుకార్లు పుట్టించడం, ప్రజలలో ఆందోళన కల్పించడం తగదనీ, ఇది అక్రమ నిల్వలు చేయడంలో సరిసమానమయిన నేరమని అన్నారు.

40 క్వింటాల్స్‌కుమించి నిల్వలున్నవారంతా తమ స్టాకులను ప్రకటించాలని ఆయన కోరాడు

కేరళకు మరో పదివేల టన్నుల బియ్యం

కేంద్రానికి అభ్యర్థన

తిరువనంతపురం, సెప్టెంబరు 24

తమ రాష్ట్రానికి అత్యవసరంగా మరో పదివేల టన్నుల నియ్యం సరఫరా చేయాలని వచనించిన కేరళ ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది.

ఇదికాక మరో 3 వేల టన్నుల గోధుమలు, గోధుమపదార్థాలుకూడా కావాలని రాష్ట్రప్రభుత్వం అడిగింది.

జైపూర్ బాల్‌బేరింగ్ ఫ్యాక్టరీ కార్మికుల అరెస్టు

జైపూర్ సెప్టెంబరు 23

జైపూర్‌లోని బాల్‌బేరింగ్ ఫ్యాక్టరీ ద్వారంవద్ద నిరవధికంగా జరుపుతున్న 451 మంది సహచరులను పోలీసులు నేడు అరెస్టుచేశారు.

ఈ సందర్భంలో పోలీసులు జరిపిన లాఠీఛార్జీవల్ల ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు.

పోలీసులపై ప్రదర్శకులు రాళ్ళుదుర్వారనీ, అడిషనల్ పోలీసు సూపరింటెండెంటుతోసహా డజనుమంది పోలీసులకు దెబ్బలు తగిలాయనీ అధికారులు అంటున్నారు.

గత వన్నెండురోజులుగా అమలులోవున్న లాకౌట్‌ను ఎత్తివేశామని ఫ్యాక్టరీ మేనేజిమెంటు ప్రకటించినవెంటనే 800 మందిపని, వారు మరో 40 మంది ఫ్రీజు ఫ్యాక్టరీగేటుముందు ఏకిటింగ్ ప్రారంభించారని మేనేజిమెంటు విడుదల చేసిన ప్రకటనలో వుంది.

ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ప్రదర్శకులు చెదరిపోనందున 350 మంది కార్మికులను పోలీసులు అరెస్టు చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రదర్శకులను అరెస్టు చేసి తీసుకువెడుతుండగా మూగా ప్రదర్శకులు పోలీసులపై రాళ్లవర్షం కురిసించారని. 12 మందికి పైగా పోలీసు ఉద్యోగులు ఈ సందర్భంలో గాయపడ్డారనీ ఆ ప్రకటనలో తెలిపారు.

సిర్సీ పట్టణంలో 144 సెక్షన్

సిర్సీ, సెప్టెంబరు 24

సెప్టెంబరు 25 వ తేదీన దేశవ్యాపితంగా జరగనున్న హర్తాళ్ సందర్భంలో సిర్సీతాలూకా మేజిస్ట్రేటు నేడు 144 సెక్షన్ జారీచేశారు.

సిర్సీలో రేపు హర్తాళ్ జరపవలసిందిగా యస్. యస్ ఏ. కమ్యూనిస్టుపార్టీలు పిలుపునిచ్చాయి ప్రదర్శనలు జరవరాదనే ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించుతామని పట్టణ కమ్యూనిస్టుకమిటీ ప్రకటించింది.

అహమ్మదాబాద్‌లో ఆహార కరువు

నిరసనగాఒకరోజుహోటళ్లమూసివేత: శాశ్వతంగా మూసివేయాల్సివస్తుందని యజమానుల హెచ్చరిక

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 23

అహమ్మదాబాద్‌లో ఆహారపదార్థాల కరువు ఏర్పడినందుకు నిరసనగా నేడు హోటళ్ళన్నింటిని మూసివేశారు. ప్రభుత్వం హోటళ్ళకు కావలసిన అవసరాలను సరఫరా చేసే బాధ్యత తహిందకుండా ఇదే విధంగా ఉన్నట్లయితే హోటళ్ళను కాలనిర్ణయం లేకుండా మూసివేయవలసి వస్తుందని హోటల్ యజమానుల సంఘ ప్రతినిధి నేడు ప్రకటించాడు

అహమ్మదాబాద్‌లో 3500 హోటళ్ళు, రెస్టారెంట్లు ఉన్నాయి ఇందులో నగరంలోని చుట్టుపట్ల ప్రాంతాల జనాభాలో 1 లక్ష 50వేల మంది భోజనం, టిఫిన్లు తీసుకుంటారు.

'బర్డ్ అండ్ కో' పై సత్వర చర్యలు తీసుకోనందుకు నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

కలకత్తాకు చెందిన "బర్డ్ అండ్ కో" అనే సంస్థపై చర్యలు తీసుకోవటంలో జరుగుతున్న విపరీత జాప్యంవల్ల నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు తమ తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేశారు.

పెద్ద మనుషులు" కొందరు ఈ కేసులో ఇరుక్కుని వున్నందున చూచీ చూచనట్లు పోనియ్యాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీ యస్ యస్ బెనర్జీ, శ్రీ హోయిదాలు విమర్శించారు.

కొంతమంది పెద్ద మనుషులు ఈ కేసులో ఉన్నట్లయితే వారిపేర్లు తాము తెలుసుకోవచ్చునా అని హేమ్‌మాయవా ప్రశ్నించారు.

ఈ విషయంలో త్వరలో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంకూడా ఆతురతగా ఉందని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె అన్నారు.

ఈ కేసు సందర్భంలో స్వాధీనం చేసుకున్న పత్రాలు చాలా వున్నందున వాటినిన్నింటిని పరిశీలించటంలో ఆలస్యమవుతున్నదని ఆయన అన్నారు.

బోనస్ బిల్లు

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టరట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

కార్మికులు పొందే బోనస్ లాభాలు, ప్రస్తుతం అమలులోవున్న పద్ధతి ప్రకారంగానే లేక కొత్త పథకం ప్రకారంగాని ఏది కార్మికులకు ఎక్కువ లాభదాయకంగావుంటే ఆ పద్ధతి ప్రకారమే కార్మికులు బోనస్ సౌకర్యాలను పొందేటందుకు అవసరమైన ఒక శాసనాన్ని ఇపుడు జరుగుచున్న పార్లమెంటుసమావేశములోనే ప్రవేశపెట్టుట జరగకపోవచ్చునని తెలుస్తున్నది.

బోనసు కమిషను నివేదికపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పార్లమెంటు అనుమతి పొందటానికి కార్మిక మంత్రిత్వశాఖ చాలా ఆదుర్దాగా వుంది. కాని బోనసు లాభాలను కాపాడేందుకు తీసుకురాబోయే బిల్లు, దాంకిగల అనేక సాంకేతిక కారణాలవల్ల పార్లమెంటులో ప్రవేశపెట్టుటకు కొంత సమయం తీసుకుంటుందని ఇక్కడ నేడు వివరి దలబడింది.

వాగ్వివాదం

(6 వ పేజీ తరువాయి)

ప్రారంభించాడు. "భారతదేశానికి సహాయం చేసినదని చెప్పబడుతున్న సోవియట్ దేశం పేరేదో చైనాప్రతినిధి చెప్పాలి ఈ సదస్సును విచ్ఛిన్నం చేయాలని అన్ని రకాలుగా చైనా ప్రతినిధివర్గం ప్రయత్నిస్తున్నది. అన్నిరకాల దుష్ప్రచారాన్ని సాగిస్తున్నది వారు చేసే ప్రచారంలో ప్రతి అంశానికి సమాధాన చెప్పుకునే హక్కు మాకుంది' అని రష్యా ప్రతినిధి అన్నాడు.

తర్వాత తాను మాట్లాడతానని చైనా ప్రతినిధి లేచాడు. అధ్యక్షుడు అందుకు అనుమతించలేదు

చైనా-రష్యా ప్రతినిధులమధ్య వాగ్వివాద మాట్లాడే ప్రతినిధులను గుర్తుపట్టడానికి వీలు లేనంత జోరుగా జరిగిపోయింది

ఈ సదస్సును చైనా వ్యతిరేక ప్రచారానికి రష్యా వినియోగించుకుంటున్నదని చైనా ప్రతినిధి అన్నప్పుడు ఇకచాలు, ఇకచాలు అని ప్రతినిధులు కేకలు వేశారు.

రేడియో

శనివారం, సెప్టెంబరు 26
శక 1886 ★ అశ్వీయుజ 4

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార వివరణ: 6-40 అం. వా: 6-45 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంగీత కళ: 7-30 వాద్యబృందం: 8-00 అం. వా: 8-15 ప్రాంతీయ: 8-30 కోకా వత్సవతి: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై రిలే. 1-00 రేడియో కథాలు: 1-30 వార్తలు - వ్యాఖ్యలు: 1-40 లాం. వా: 1-50 తె. వా: 2-00 బొమ్మరిల్లు: 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 హై రిలే: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు: 7-30 సాంఘికవ్యాయము సమకూరాలంటే: గోపరాజు రామచంద్రరావు ప్రసంగం: 7-40 పల్లెపాట: 7-45 ప్రాణదానం (నాటిక) రచన: బందా కనకలింగేశ్వరరావు: 8-00 కల్పలత - గ్రోతలు కోరిన పాటలు: 8-30 రేడియో న్యూస్‌రీల్: 8-45 లలితసంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామసంగీతం: 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢి రి) 11-05 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం వా: 6-45 వి. రిలే, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా: 7-15 సంకీర్తనం, 7-30 ఎస్. భానుమతి. 7-45 అన్వాలి, నాట్ 8-00 అం. వా 8-15 వి. వలె: 8-30 వి. వలె: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మాధ్యమిక పాఠశాలంకత (ఉర్దూ): 12-15 హై. వి. వలె 12-30 కార్మికులకు: 1-00 వి. రిలే. 1-30 స్వరవల్లరి. 1-40 హిం. వా: 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన - నగ్మ 2-10 ఉ వా: 2-20 దహల్ పహల్ (ఉర్దూ: 2-55 గ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ): 3-00 కన్నడ గ్రోతలకు, 3-15 మరాఠీ గ్రోతలకు 3-30 బాలానందం: 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హై. వి. వలె: 7-00 తె. వా: 7-15 హై వి. వలె: 7 30 చిత్రసీమ: 7 45 వి రిలే: 8-00 హై. వి వలె 8-20 ఉర్దూ ప్రసంగం: 8-30 ధి రిలే: 8-45 తుకారామపాటలు 8-50 విరామసంగీతం: 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 నాదస్వరం (వి. వి.): 11-00 అం. వా: 11-05 ప్రసార సమాప్తి - జనగణ మన.

హైద్రాబాద్ - బి

కడప
265 1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం
322 6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39 42 మీ (7555 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి
49 02 మీ (6120 కిలోసై)
8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 11-45 వ యొలిన్: 12-30 హై ఎ వలె: 2-01 వయొలిన్: 2-10 లలితసంగీతం: 2-30 రూపకం: 3-30 హై ఎ. వలె: 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై ఎ వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు 7-30 హై ఎ. వలె: 8-00 ఎస్ భానుమతి: 8-30 హై ఎ వలె: 9-15 తాన పదగేయాలు: 9-30 హై. ఎ. వలె: 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మ. ఎ. వలె: 7-00 తె. వా: 7-15 గణేశస్తోత్రం: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1-00 మ. ఎ. వలె: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 వేణువు: 7-00 తె. వా: 7-15 సంగీతమాల, 7-30 తమిళ నాటిక: 8-15 మ. ఎ. వలె: 8-30 ఎస్ ఎల్ గానసరస్వతి: 8-55 ప్రస్తుతాంశం 9-00 అం వా: 9-15 ఆంగ్లమున: 9-30 బుక్ రివ్యూ: 9-45 పాశ్చాత్యసంగీతం: 11-00 అం. వా: 11-05 సమాప్తి-జన గణ మన.

పాముకరచి బాలిక మృతి

పుయ్యూరు, సెప్టెంబరు 22

గన్నవరం తాలూకా కమ్యూనిస్టునాయకులు శ్రీ కాట్రగడ్డ వీరరాఘవయ్యగారి కెండవ కుమార్తె సెప్టెంబరు 19 న సాయంత్రం పాము కాటువల్ల మరణించింది. బాలిక కుటుంబానికి పుయ్యూరు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ తన సంతాపాన్ని తెలిపారు.

ప్రజలు ఆహారాన్ని స్వాధీన పరచుకున్న సంఘటన: తదుపరి అధికారుల మెలకువ

కోయంబత్తూరు, సెప్టెంబర్ 21

ఇక్కడకు 46 మైళ్ళ దూరంలో వున్న పిల్లూర్‌డామ్ ప్రదేశంలో మొన్న శుక్రవారం నాడు అడుదుకాణాలను కొల్లగొట్టారనే నేరానికి పోలీసులు 20 మందిని అరెస్టు చేశారు. వారు దటవిరుద్ధంగా ఏకమయి, దొమ్మిచేసి, దోచుకొన్నారని నేరం పెట్టారు.

పరిస్థితులు అదుపులోకి వచ్చాయనీ అ ప్రదేశంలో పాయుధ పోలీసు కావలా పెట్టామనీ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ విలేకరులతో అన్నారు.

పిలూర్‌లో జరిగినది దోపిడీయేనని, అయితే ఒక పథకం వేసుకొని చేసినది గాని, పైవారి ప్రోత్సాహంతో జరిగినదిగాని కాక జాత్యాంతికోద్రేకంలో జరిగిపోయి దనీ ఆయన అన్నాడు.

ఆ ప్రదేశంలో 14 వ తేదీకే పిల్లలు నిలవలు అర్థయిపోయాయనీ, ఎంత కష్టపడినా శుక్రవారం రాత్రివరకూ నిత్యం సరిపడా కాలేదని, ఆ నాయుకాలం దోపిడీ జరిగిందని చేరాని ఆయన అన్నాడు.

దోపిడీ జరిగిన దుకాణం యజమాని శెవరికీ దెబ్బలు తగలలేదన్నాడు. పోలాచీకి చెందిన చిల్లర వర్తకుడు కె.తవ్వన్ మరణం సహజ కారణాలవలనే కలిగిందన్నాడు. గత మూడు మాసాలనుంచీ ఆయన జబ్బుగా వున్నాడనీ, తన షాపులోనే పనిచేసే ఇద్దరు పని వాళ్ళతో సహజంగా తోసుకు వచ్చే పరిక్షనిసి తలక్రిందు లయి పోయాడన్నారు మానసికంగా ధైర్యతి నీ అయాన పడుతూంటే కోయంబత్తూరు హాస్పిటలుకు తీసుకు వెళ్ళారనీ అయితే దారిలోనే మరణించాడనీ, ఆయన వివరించారు పోస్టు మార్టమ్ పరీక్షలో శరీరంపైనా లోపలా గాయ పెట్టలేనీ లేవనీ, మూత్ర కోశంలో మాత్రం రక్తం కనబడిందనీ చెప్పారు.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ ఉద్యమం

ఫ్రెంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వివరణ

పారిస్, సెప్టెంబరు 23

"ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా నాయకులు రేపెడ్తున్న విచ్ఛిన్నతను అరికట్టి, వారి ఆట కట్టించేటందుకు డిసెంబరులో తలపెట్టిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల పక్ష జరపడమే సరయిన మార్గమని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి వాల్టెర్ రోచెట్ నిన్న యిక్కడ వ్యాఖ్యానించారు.

చైనా నాయకుల దర్పణ లగ్నే యానియాలో అమెరికా దుర్మార్గమణకు దోహదమిస్తున్నతనేది స్పష్టమని ఆయన అన్నారు.

మరో అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ నేర్పాటు చేయాలని ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలేవీ కోరడం లేదు.

చైనా నాయకులు పెత్రోవలు తొక్కుతున్నందువల్ల కమ్యూనిస్టు ఉద్యమానికి కొన్ని యిబ్బంది లేర్పడ్డవనేది నిజమే. అయితే, అంతమాత్రాన ఆ ఉద్యమం బలహీనపడిపోయి. తమ శెలాంటి దోకావుండదని పెట్టుబడిదారీవరం భ్రమలు పెట్టుకోనవసరం లేదు

ప్రపంచపార్టీల మహాసభలో వివిధపార్టీలు తమ అభిప్రాయాలనూ, అనుభవాలను పక్ష స్వరం తెలియజేసుకొని, వాటి ఆధారంగా కొన్నినిర్ధారణలకు రావడం జరుగుతుంది. అంతేకన్న వివిధదేశాల కమ్యూనిస్టుపార్టీలు స్వేచ్ఛుకూనీ, స్వతంత్రతత్తికీగాని భంగం రుమీ వుండదు అని ఆయన అన్నాడు.

డూక్లో వివరణ

ఈ మహాసభ ఉద్దేశం యెవరినీ వెలివేయడంకాదు. మార్క్సిజం-లెనినిజం సూత్రాలను ఈ మహాసభ పునరుద్ఘాటిస్తుంది. ప్రపంచంలో పరిస్థితిగా యేర్పడిన పరిణామాలను పరిశీలించి, కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యత పరుస్తుందని అని రాజకీయ బ్యూరో సభ్యులు జాక్విస్ డూక్లో వ్యాఖ్యానించారు.

శ్రీ బిరేన్ మిత్ర నాయకత్వంపై ఓటు

సరిగ్గానే తీసుకోబడిందని ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబరు 23

"బిరేన్ మిత్రను ముఖ్యమంత్రి పదవిలో వుండవలసిందిగా కోరిన 18వ తేదీనాటి సమావేశంలో ఆ విషయమై క్రమపద్ధతిలో వోటు తీసుకోవడం జరగలేదని శ్రీ పవిత్ర మోహన్ ప్రధాన్ చేసిన ఆరోపణ సరికాదు"ని ఒరిస్సా కాంగ్రెసు శాసనసభ్యులు పదిమంది నే దొక సంయుక్త ప్రకటన చేశారు

"అ రా కాం. కమిటీ పరిశీలకులుగా వచ్చిన శ్రీ అతుల్యఘోష్ మొదట హాజరైన వారు 83 మంది అని ధృవపరచుకొన్నారు అటుతర్వాత ఏదో ఒక రూపంలో తీర్మానంతో ఏకీభవించకుండా వున్నవారి పేర్లు చదివేశారు మిగిలినవారు ఆమోదిస్తున్నట్లు భావించవచ్చునా అని అడిగారు.

ఒక్క వనమాలీ పట్నాయక్ తప్ప మిగిలినవారు ఒక్కొక్కరు తీర్మానంపై తమ అనుకూల్యం తెలిపాక శ్రీ అతుల్య ఘోష్ పరిణతం తెలిపారు.

తీర్మానానికి అనుకూలురు 75 మంది వ్యతిరేకులు 7 గురు. తటస్థులు ఒక్కరు."

లోక్‌సభ స్పీకరుపై ఆరోపణలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

లోక్‌సభ స్పీకరు శ్రీ హుకుంసింగ్ తాను దిప్యూటీ స్పీకరు, స్పీకరు పదవులను అధిష్ఠించిన తరువాత అవారెలో గనుచెలిసిన సంపాదించాడని ఒకవర్తికచేసిన ఆరోపణలను పరిశీలించ వలసినదిగా నేడు ప్రతిపక్ష సభ్యులను అభ్యర్థించాడు.

ఈ విషయంపై సభ్యులలో తమంత తామూ న్యాయ నిర్ణయానికి రావడానికి ఈ ఆరోపణలకు సంబంధించిన యథార్థాలన్నింటిని తాను సభ్యుల ముందుంచుతానని ఆయన చెప్పారు

సంయుక్త, సోషలిస్టు పార్టీ సభ్యులు శ్రీ హీరాలాల్, శ్రీ మనిరా బాగ్రీలు తమ వర్తికపై ప్రతిపాదించిన హక్కుల తీర్మానంపై స్పీకరు శ్రీ హుకుం సింగ్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఈ వర్తిక చేసిన ఆరోపణలు దాలా చిరిపికలంతో హుకుంకొన్నవని, తేలిక అయిన వని పీటిని పట్టి చుకోనవసరంలేదని అనంభ్యాక సభ్యులు లోక్ సభలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పటికీ స్పీకరు తన నిర్ణయంపై పట్టుబట్టారు.

ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి తర్వలో జోక్యం కల్పించుకొని ఈ విషయాన్ని ఇంతటితో ముగించవలసిందిగా కోరారు.

ఈ ఆరోపణలు నిజం కావని స్పీకరు చేసిన ప్రకటన రాణనని స్పీకరుపై బురద జల్లడానికి ఎవరు ప్రయత్నించినా పార్లమెంటు మీరా మొత్తం దేశంమీద బురదవల్లడమేనని, శ్రీ ప్రధాని శాస్త్రి ప్రకటించగా సభలో హర్షధ్వానాలు చేశారు.

సభ తనపట్ల చూపిన సానుభూతికి స్పీకరు తన కృతజ్ఞత తెలిపారు. అయినప్పటికీ తన విషయంలో తాను సూచించిన పద్ధతి అమలు జరగడం మంచిదన్నారు. సాధ్యమైనంతమంది ఎక్కువ సభ్యులు యథార్థాలను పరిశీలించి తమంత తామూ సంతృప్తిపడడం మంచిదని తాను భావిస్తున్నానన్నారు. సభ్యుల అభిప్రాయాలకు తాను కట్టుబడి వుంటానని కూడా ఆయన అన్నారు.

స్పీకరు నిర్ణయాన్ని సభ్యులు హర్షిస్తూ ఇది ఆదర్శవంతమైన ఉదాహరణ అని అన్నారు

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ

ఫ్రెంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వివరణ

పారిస్, సెప్టెంబరు 23

"ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా నాయకులు రేపెడ్తున్న విచ్ఛిన్నతను అరికట్టి, వారి ఆట కట్టించేటందుకు డిసెంబరులో తలపెట్టిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల పక్ష జరపడమే సరయిన మార్గమని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి వాల్టెర్ రోచెట్ నిన్న యిక్కడ వ్యాఖ్యానించారు.

చైనా నాయకుల దర్పణ లగ్నే యానియాలో అమెరికా దుర్మార్గమణకు దోహదమిస్తున్నతనేది స్పష్టమని ఆయన అన్నారు.

మరో అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ నేర్పాటు చేయాలని ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలేవీ కోరడం లేదు.

చైనా నాయకులు పెత్రోవలు తొక్కుతున్నందువల్ల కమ్యూనిస్టు ఉద్యమానికి కొన్ని యిబ్బంది లేర్పడ్డవనేది నిజమే. అయితే, అంతమాత్రాన ఆ ఉద్యమం బలహీనపడిపోయి. తమ శెలాంటి దోకావుండదని పెట్టుబడిదారీవరం భ్రమలు పెట్టుకోనవసరం లేదు

ప్రపంచపార్టీల మహాసభలో వివిధపార్టీలు తమ అభిప్రాయాలనూ, అనుభవాలను పక్ష స్వరం తెలియజేసుకొని, వాటి ఆధారంగా కొన్నినిర్ధారణలకు రావడం జరుగుతుంది. అంతేకన్న వివిధదేశాల కమ్యూనిస్టుపార్టీల స్వేచ్ఛుకూనీ, స్వతంత్రతత్తికీగాని భంగం రుమీ వుండదు అని ఆయన అన్నారు.

మంత్రివర్గంలో వ్యతిరేకులు లేరని శ్రీ నందా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

దేశంలోని అవినీతికి వ్యతిరేకంగా పోరాటం సాగించడంపట్ల కేంద్ర మంత్రులకి తమలో తమకు పొసగడంలేదని ఈ విషయమై వారిలో విన్నాభిప్రాయంవుందన్న వార్తలను కేంద్ర మంత్రి శ్రీ నందా నేడు లోక్‌సభలో ఖండించారు.

"అవినీతికి వ్యతిరేకంగా హోంమంత్రి ప్రకటించిన యుద్ధం ఔచిత్యాన్ని, విజ్ఞతను గురించి కొంతమంది మంత్రులకు అనుమానాలు ఉన్నాయని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను శ్రీ హెచ్ వి. కామత్ సభా దృష్టికి తేగాదానికి జవాబిస్తూ శ్రీ నందా పై విధంగా అన్నాడు.

ఈ వర్తికా వార్తలు కొన్ని ఇతర విషయాలలోవలె అతిశయోక్తులని వీటిలో నిజం లేదని ఆయన అన్నాడు.

ఉత్తర ప్రదేశ్ - నగరాలలో గుప్త ధనంకోసం సోదాలు

అలహాబాద్, సెప్టెంబరు 22

ఆదాయపుపన్నుశాఖ ఉద్యోగులు నిన్న లోయిక కొందరు పెద్ద పెద్ద వ్యాపారస్తుల యింట్లో సోదాలు జరిపారు

ఒకల రూపాయలకుపైగా విలువైన్న నగలనూ, నగదునూ పట్టుకున్నారు. కొన్ని వద్దుల పుస్తకాలనూ, పత్రాలనూ కూడా స్వాధీనం చేసుకున్నారు.

అలహాబాద్‌తోబాటు లక్నో, కాన్‌పూర్ నగరాలలో కూడా దాడులు జరిగాయి. ఒక మందుల కంపెనీకి చెందిన ఒక బ్యాంక్ లాకర్‌లో కొంత నగదు, నగలు, కాగా పుస్తకాలు దొరికాయి.

ఈ నగరాలలో యింకా సోదాలు జరుగుతూనే వున్నవి

అలహాబాదులో

అలహాబాద్ సెప్టెంబర్ 23

అలహాబాదులో నిన్న జరిపిన దాడులలో లక్షరూపాయల విలువజేసే ఆభరణాల గుప్త ధనం కనుగొనబడడమేగాక, లెక్కలలో చూపించకుండ, ఈ సొమ్ముతో వర్తకం చేస్తున్నట్లు డాక్యుమెంట్లు, కాగితాలు దొరికాయని ఇన్‌కంటాక్స్ కమీషనర్ వి. యమ్, మిత్రా పేర్కొన్నారు పత్రికా విలేకరులకు తెలియజేశారు

ఈ దాడులలో కనుగొనబడిన మరొక విశేషం యేమంటే ఎన్నడు ఆదాయం పన్ను అనేదే కట్టకుండ పెద్దపెద్ద మొత్తాల్లో వ్యాపారం చేస్తున్న వ్యక్తులు, వ్యాపార సంస్థలు కనుగొనబడినట్లు కూడ వెల్లడించారు.

ఈ దాడులు కాన్పూరు ప్రాంతంలో దాలా అలజడిని కలిగించాయని, ఈ విషయంలో ఎరి కోధనలు చేయవలసిన అవసరం యింకా వుందని కమిషనరు తెలియజేశారు.

విశాఖ పోర్టులో సమ్మె కొనసాగింపు

వివాదం ట్రిబ్యునల్‌కు నివేదించిన పిమ్మటకూడా

విశాఖపట్నం, సెప్టెంబరు 22

కాంగ్రెస్‌వాది శ్రీ వి జి యం. ఎ. నరసింగరావుగారు అధ్యక్షులుగానున్న విశాఖ డాక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన విశాఖ పోర్టు యీ నెల 15 వ తేదీ నుండి కాకినాడ ఇనుపరాయి ఎగుమతి కార్మికులకు వస్త్రరుత్పత్తి మంజూరు రోజువారీ రేటు పెరుగుదల మొదలగు కోర్కెలతో జరుగుతున్న సమ్మె నిన్న 7 వ రోజున కూడా ప్రశాంతంగా కొనసాగింది.

సమ్మె ప్రారంభమయిన 15 వ తేదీనే యీ వివాదాన్ని కేంద్రప్రభుత్వం హైద్రాబాద్‌లోని పారిశ్రామిక ట్రిబ్యునల్ శ్రీ మీర్ సాదత్ అలీఖాన్‌గారికి నివేదించినట్లు ప్రకటించారు. (సి. పి.)

భారత్ ఐర్లండ్‌ల సమానభావుకత

రాష్ట్రపతి రాధాకృష్ణ టెలివిజన్ ప్రసంగం

డబ్లిన్, సెప్టెంబరు 23

గతరాత్రి డబ్లిన్ నుంచి రాష్ట్రపతి రాధాకృష్ణ టెలివిజన్ ప్రసంగం చేశారు.

"మన రెండు దేశాలు జాతీయ సత్యదేశాలు మన రెండు దేశాల పై నిపులూ కాంగోలోనూ, ఇతరత్రానూ జరిగిన పర్యవేక్షణలోకలిసి పని చేస్తున్నాయి. మన ఆశయాలు, ఆదర్శాలు, ఆశలకు సంబంధించిన తదితరమ ఆ సహచరత్వం కూడా సాన్నిహిత్యాన్ని కల్పించింది

మన ఉభయుల మధ్య ఎన్నో సమాన ధర్మాలున్నాయి ఆశయాలలో, గతస్మృతులలో, భవిష్యదాశలలో సమానత దాలావుంది మన రెండు దేశాలను కలిపేందుకు అనేకం"

ఐర్లండు అధ్యక్షుడు డివెలెరాను ప్రస్తుతిస్తూ ఆయన ఐరిష్ ప్రజల స్వాతంత్ర్య పోరాటాలకు మూర్తి వంతు అన్నారు

ఆయన బొద్ధ పదితుడు. పూర్వీకుల నిర్వాణ దశలోను, తెలుగు జీవిత, ప్రధాన మంత్రి దేశాధ్యక్షుడూను

మా దేశానికి ఐర్లండుకూ బహుదూరంకాని మన అనుభవాలు సమానం స్వాతంత్ర్యసాధనకు ఉభయులూ పోరాడాము పెద్ద యెత్తున శక్తి కలిగి, జాతీయత పద్ధతులలో పోరాడవలసినిదిగా అదేశించిన మహనీయ వ్యక్తులిద్దే మనదేశాలు రెండింటా నాయకత్వం

మా నాయకుడు గాంధీజీ ఆశయాలను దాలవరకు అమలుజరిపి స్వాతంత్ర్యం సాధించాం. ఇప్పుడు మా ప్రజల జీవన స్థాయి పెంచే కర్తవ్య నిర్వహణలోవున్నాం. దానిని సాధించగలం అనుకొంటున్నాం.

"మన ఉభయులూ జరిపుదామనుకున్న జాతీయులు పైవర్తిక్తి సూత్ర బద్ధులు.

సమతంలేని మూఢ అదాలను పాటించడంకాదు ప్రజలందు యెడ వారికి గల ప్రేమానురాగాలకు సత్యం. ప్రేమల ఆదరణకు. అది చిహ్నం."

మలయాలో ఇండొనీషియన్ల అరెస్టు

కౌలాలంపూర్, సెప్టెంబర్ 22

మలయా దక్షిణ మధ్యభాగంలోని లాపిన్ ప్రాంతంలో ఇండొనీషియా గెరిల్లాలు దాలమందిని అరెస్టు చేసినట్లు మలేషియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఇండొనీషియాకు చెందిన చిల్లర వర్తకులు మలయా తూర్పు దక్షిణ కోస్తాలలో ప్రవేశించారని ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీ చేసింది ఆ ఆజ్ఞలప్రకారం ఈ రెండు రోజులలోనూ 20 మంది ఇండొనీషియనులు అరెస్టు చేయబడ్డారు.

ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టుమహాసభ

13 మందితో కమిటీ ఎన్నిక

ఇల్లెందు, సెప్టెంబరు 22

అమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఇల్లెందులో క్లబ్బుహాలులో సెప్టెంబరు 17 న ప్రారంభమయింది. వివిధ గ్రామాలనుండి పార్టీ సభ్యులు 153 మంది పాల్గొన్నారు. పొర్టీ ప్రతినిధులు ఎడుగురు పాల్గొన్నారు శ్రీ అంబటిపూడి సత్య, శ్రీమతి పాటిబండ్ల రాధాబాయి, శ్రీ రూపసింగుగార్లను అధ్యక్ష వరంగా ఎన్నుకొన్నారు

మహాసభను సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వి, రాజేశ్వరరావుగారు ప్రారంభించారు వారు జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలను గురించి పార్టీలో నేడు వచ్చిన చీలికలను గురించి 32 జాతీయ సమితి సభ్యులు పార్టీ విర్జయానికి వ్యతిరేకంగా వెళ్ళి పోటీపార్టీని పెట్టడం గురించి వివరించారు తర్వాత కార్యదర్శి శ్రీ బోడెపూడి రామకోటేశ్వరావు తాలూకా రాజకీయ పరిస్థితులను, పార్టీనిర్మాణం తగ్గిరావటమేద సవేదికను దదిని వివరించారు తర్వాత సహాయ కార్యదర్శి కన్నెర సేలాదేవణ కమ్యూనిస్టులాల కార్యదర్శి శ్రీ టి వి, ఎలియం, శ్రీ ఆర్ రామయ్యగార్లు పార్టీ నిర్మాణాన్ని గురించి మాట్లాడారు.

పార్టీ ముఖాముఖా కార్యక్రమాన్ని, కార్యదర్శి నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది

తాలూకాలోవున్న మైనర్ ఇరిగేషను పనులను, వెంటనే ప్రారంభం చేపట్టాలనీ పుటూపవర్తి బుగులు కట్టుకట్టాలనీ ఇల్లెందు అమ్మం రోడ్డును గాంధీనగరంవద్ద రైలు వైనుకు గేటును పెట్టాలనీ, ప్రతి గ్రామంలో యక్షికి ఒక చౌక దుకాణాన్ని పెట్టి చౌకగా ఆహారధాన్యాలను అందించాలనీ. ఇల్లెందులో యింకా కొన్ని చౌకదుకాణాలను పెట్టాలనీ, యిప్పటికి జైళ్ళల్లోవున్న కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదల చెయ్యాలనీ మున్నగు తీర్మానాలను ఆమోదించారు

కామ్రేడ్స్ మారిసిథోరే బోగిమాబోల, బాగా జయసూర్య నెల్లూరుల ఇల్లెందుపట్టణ కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి అయిన శ్రీ మోహనరావు మరణానికి సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనంగా లేచి నిల్చున్నారు

ఈ క్రింది సభ్యులతో. తాలూకా కమిటీ ఎన్నుకున్నారు.

శ్రీ బోడెపూడి రామ కోటేశ్వరరావు కార్యదర్శి, శ్రీ అంబటిపూడి సత్యం శ్రీ కన్నెర వేలాద్రి (సహాయ కార్యదర్శులు), శ్రీ తిరుపురపు వర్ధయ్య శ్రీ రామలింగం, శ్రీ టి వి ఎలియ, శ్రీ రూపసింగ్, శ్రీ పేర్వా విద్రయ్య, శ్రీ గొడవర్తి నాగభూషణం, శ్రీ తెప్పల మైదాలు, శ్రీ నాగయ్య రంగయ్య, శ్రీ పేకేటి ఇమాం, శ్రీ మల్లె పాటి సుబ్బారావు వీరు గాక యింకా యిద్దరిని కోఆప్షన్ చేసుకోవటానికి కమిటీకి అధికారం యివ్వబడింది. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నిర్మాణాలకు రెండు ఉపసంఘాలను నియమించారు

మహాసభకు అందిన సభ్యత్వం 284, అమ్మంజిల్లా మహాసభకు సభ్యత్వప్రాతిపదికపై (ఇంకా 16 సభ్యత్వం రావలసి వున్న దున 30 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

మహాసభ అనంతరం సభ్యులు ఎర్ర జండాలతో పూరేంపు జరిపారు.

జాతీయ సమితిని బలపరుస్తూ శ్రీ కృష్ణమూర్తి ప్రకటన

ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు శ్రీ పొట్ల కృష్ణమూర్తిగారు యిలా వ్రాస్తున్నారు:

"నేను గత 15 సంవత్సరాలనుండి అమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు ఉద్యమంలో కలిసి పనిచేశాను. తాలూకా కమిటీ సభ్యుడుగా ఉన్నాను. నేటి మన రాజకీయ సంక్షోభంలో ఇంతకాలం సరైన అభిగాహనతో రాక కలిసి పనిచేయలేకపోయాను

ఇప్పుడు నేను జాతీయ సమితి తీర్మానమును బలపరుస్తూ 17-9-1964 వ తేదీన పిర్పడిన ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు కమిటీకి నా పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ పార్టీ ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చగలనని తెలియజేస్తున్నాను.

నాలాగేవున్న కార్యకర్తలు సమీయ పార్టీ సభ్యులు ఆలోచించుకొని నేటి ఉద్యమాన్ని బలపరుస్తూ పోటీ పార్టీ వారి దర్యలను ఎదుర్కొంటూ పార్టీ ఐక్యతను కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

నాగార్జున సాగర్‌లో బియ్యం అమ్మకం నిలుపుదల

ప్రభుత్వం తమకు సరైన ధరలకు సప్లయి చేయడంలేదని బియ్యం వర్తకుల విమర్శ

విజయపురి, సెప్టెంబరు 20

నాగార్జునసాగర్ హిల్‌కాలనీ రైట్ బ్యాంకు బియ్యం వర్తకులకు ప్రభుత్వం తెలి ధాన్యంనుండి 200 బస్తాల బియ్యం ఇస్తానన్నప్పటికి ఇంకా ఇవ్వలేదని వర్తకులు చెప్పుచున్నారు. మాచర్ల బియ్యం స్టాకు దాన్లనుండి కొనుగోలు చేస్తే ఒక బస్తా రు 73 ల అవుతున్నదనీ అవిరు 80 లకు అమ్మకంచేయాలనీ అలా అమ్మకంచేస్తే ప్రభుత్వం అంగీకరించడంలేదనీ, తమకు ప్రభుత్వం సప్లయిచేయడంలేదు గాబట్టి బియ్యం అమ్మకాన్ని ఆపుచేశామనీ ఇక్కడ వర్తకులు అంటున్నారు.

నాగార్జునసాగర్ ఉత్తర దక్షిణ విజయపురాల్లో. ముఖ్యంగా హిల్‌కాలనీ రైట్ బ్యాంక్‌లలో బియ్యం వర్తకులు 17 వ తేదీ నుండి బియ్యం అమ్మకాన్ని బంద్ చేశారు పరితంగా కార్మికులు పేదప్రజలు బియ్యం దొరకక కటకటలాడుతున్నారు నల్లగొండజిల్లా కలెక్టరు డిప్యూటీ కలెక్టరు తహసీల్దార్లు విజయపురివచ్చి వర్తకులతో అదే రోజున మాట్లాడి పోయారు అయినాపరిణతం కూస్యం.

పైలాన్ కాలనీలోవున్న సిండికేటు వర్తకులు 11 మందికిమాత్రం ప్రభుత్వంబియ్యాన్ని సప్లయి చేస్తుంది, వారుకూడా ప్రభుత్వం యిచ్చిన రేషన్‌కోటా మొత్తం ప్రజలకు సప్లయి చేయకుండా కొద్దిమందికిమాత్రం సప్లయిచేశారు.

రెండు దినాల క్రితం వచ్చిన గోధుమకోటా 200 బస్తాలు కొద్దిమందికి సప్లయిచేసి మిగతా గోధుమలు రహస్యంగా దాచి లేబుకాలని సిండికేటుయొక్క పెద్ద వర్తకులు పట్టించారు. ఈ విషయం కలెక్టరుకు చిల్లరవర్తకులు నివేదించుకొన్నారు: కాని సిండికేటు వర్తకులపై కలెక్టరు ఎలాంటి చర్య తీసుకోలేదు

విశాఖపట్నం

కొరిటెపాడు మాలపల్లెను లాగివేసే యత్నం

అ ర్యా,

సుమారు, యాభై సంవత్సరములనుండి కొరిటెపాడు అన్నదాన సత్రమువారి భూమిలో యాభై కుటుంబాలవారు నివసించుచున్నారు వీరు బహా పేదవారు. ఇటి వరి నివులలో, యీ వార్డులో మునిసిపల్ కౌన్సిలర్‌గా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి గెలిచినందున, యెలాగైనా యీ మాల పల్లెలో నివసించు ఈ యాభై కుటుంబాలను యిక్కడనుండి వెళ్ళగొట్టిన యెడల వార్డులో కమ్యూనిస్టుల బలము కొంత తగ్గుతుందని కొందరు పలుకుబడికలిగిన వ్యక్తులు మాలపల్లెమీద పగ పట్టినారు. అన్నదాన సత్రమునకు సంబంధించిన కమిటీ సభ్యులకు, పెద్దలకు, కిలెడ్డుకు ఈ స్థలాన్ని ఎలాగైనా అమ్మవలసినదిగా ఒత్తిడి చేస్తున్నారు ఎలాగైనేమి వీరి మాటే చలామణి కావటానికి సిద్ధముగా నున్నది. ఇట్ట

ప్రెస్ కార్మిక జీతాలు 25 శాతం పెంచాలి

ప్రస్తుత జీవనవ్యయభారం దృష్ట్యా యజమానులకు యూనియన్ విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబర్ 21

"ప్రెస్ కార్మికుల ఆర్థికపరిస్థితి హీనాతి హీనంగా ఉన్నది. నైపుణ్యంగల, సీనియారిటీ గల పెద్ద పనివారికి నైతం 60-80 రూపాయల మధ్య మించిన జీతాలు లేవు. అలాగే పీస్ వర్కుకు ఇచ్చే రేట్లు మరీ తక్కువ కూడా నాలుగు రెట్లు పెరిగిపోయిన జీవన వ్యయ ప్రమాణ భారంతోగాని పోల్చిచూస్తే యీ జీతాలతో ప్రెస్‌కార్మికుడు బ్రతకడం దుర్భరం అందువేత ప్రెస్ కార్మికులకు తక్షణ ఇన్పుదిస్తున్న జీతాలను, పీసువర్కు రేట్లను నూటికి 25 శాతం పెంచవలెనని ప్రెస్ యజమానులను కోరుతున్నాము తక్షణ కోర్కె విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా, కార్మికులను తీవ్రకార్యాదరణకు దించుటకు పురిగొల్పడమే కాగలదు అని రాజమండ్రి ప్రెస్‌వర్కర్సుయూనియన్ కార్యవర్గం తీర్మానించింది.

జట్లులెనరుయూనియన్ కార్యాలయంలో ఈ నెల 18 రాజమండ్రి ప్రెస్‌వర్కర్సుయూనియన్ కార్యవర్గ సమావేశం శ్రీ నీలం నాగేశ్వరరావు అధ్యక్షతను జరిగింది.

యూనియన్ కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి శ్రీ రోడ్డు సూర్యనారాయణ వివేదికనిచ్చారు కార్యక్రమాలను గురించి శ్రీయుతులు మదాల కృష్ణమూర్తి, కొటాపు అమ్మణస్వామిగార్లు మాట్లాడారు తరువాత పట్టణ కమ్యూనిస్టు నాయకులు, ప్రముఖ రచయిత శ్రీ వడాల రామారావుగారు మాట్లాడారు.

సెప్టెంబరు 25 న జరిగే అఖిల భారత హర్తాల్‌లో ప్రెస్ కార్మికులంతా పాల్గొనాలని, కార్మికులకూ, ప్రెస్ యజమానులకు కూడా విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

వర్తకులనుంచి బియ్యం స్వాధీనం

త్రిచూర్ సెప్టెంబరు 21

నేడిక్కడ మూడు దుకాణాలనుంచి పోలీసులు 200 బస్తాలకు పైగా బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరను వర్తకులు కిచ్చి, బియ్యాన్ని కో ఆపరేటివ్ సొసైటీ ద్వారా అమ్మిస్తామని అధికారి చెప్పారు.

నేటి రాత్రి పోలీసు సహాయంతో తహశీల్దారు పట్టణంలోనూ పేటలలోనూ వున్న మిల్లులలో నిలవలను తనిఖీచేస్తున్నాడు. స్థానికులు యావత్తూ స్వాధీనపరచుకొని ప్రస్తుత పంటోబియ్యి గడువరానికి ప్రభుత్వం విక్రయించిందని ఆ అధికారి అన్నాడు.

కొచ్చిన్ నుంచి బియ్యం తాలేదనీ, పరితంగా రెండు వారాల నుంచి కొద్దుఉన్నా బియ్యం దొరకడం లేదనీ తెలుస్తోంది.

గవర్నర్ హామీ

తిరువనంతపురం, సెప్టెంబర్ 22

ఇక్కడ కొద్దులపై దవుకబియ్యపు దుకాణాల ద్వారా వారానికిచ్చే బియ్యం ప్రమాణాన్ని శేయన్నరనుండి రెండుశేర్లంపావుకు పెంచి ప్రజలకు సరఫరా చేసేందుకు ప్రయత్నించెదనని తనను కలుసుకున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులకు కేరళ గవర్నరు శ్రీ పి. వి గిరి హామీయిచ్చారు.

గ్రామ ప్రాంతాలలోని దొరకని బియ్యం దిపోలకు సహకార సంఘాలు బియ్యం సరఫరాలను త్వరితంగా పంపించే ఏర్పాటుకూడా చేస్తానని గవర్నరు హామీ యిచ్చినట్లు గవర్నరును కలుసుకొని వచ్చిన కమ్యూనిస్టుపార్టీ నాయకులు తెలియజేశారు.

ఆయుర్వేద మందులపై శ్రీ ద్వారకనాథ్ ప్రసంగం

విజయవాడ సెప్టెంబర్ 23

ఆయుర్వేద మందులు ప్రతి ఆయుర్వేద వైద్యుడు స్వయంగానే చేసే దశాబ్దాల నాటివి పెద్ద ఎత్తున మందుల కంపెనీలు తయారీ చేయటం ప్రారంభి దటంతో వాటియొక్క స్వచ్ఛత, వాటిని ఆరోగ్యకర పరిసరాల్లో తయారుచేయట వాటిలో అవసరైన ఔషధాలు ఉపయోగించటం విషయమై ప్రభుత్వం కొంత కంట్రోలు తీసుకొనాల్సిన అవసరం ఏర్పడిందని కేరళ ప్రభుత్వం ఆయుర్వేద వైద్య సలహాదారు అయిన శ్రీ పి. ద్వారకనాథ్ అన్నారు.

ఆయుర్వేద మందులు తయారుచేసేవారి స్థానికసంఘంవారు ఏర్పాటుచేసిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కలకత్తాలో కొన్ని సంస్థలు తయారుచేసిన మందుల్లో దోషము, పుచుగులు వగైరా కల్గిం టటంవల్ల వీనిలైన ఔషధులను ఈ మందుల్లో ఉపయోగించకపోవటమే కాక, ఇంగ్లీషు మందులుకూడా కలిపి మందులు తయారు చేస్తున్నారని పార్లమెంటులో కూడా పెద్ద చర్చ జరిగిందని, ఇటువంటి ఏర్పాటులు ఇతర ప్రాంతాలనుంచి రావటంవల్ల ఇటువంటి చర్య తీసుకోవాల్సివచ్చిందని కూడా వివరించారు.

ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొని తచ్చిన నవరణ చట్టం దృష్ట్యా పై నుదహరించిన లోపాలు సవరి చబడతాయని ప్రభుత్వం ఆశిస్తుందని చెప్పారు.

ప్రతి ఆయుర్వేదమందులో ఏయే ఓషధులు ఏయే పాళ్ళలో వుండాలో ఎలా తయారు చేయాలో తెలియ చెప్పే గ్రంథం ప్రభుత్వం వంకలనం చేస్తుందని కూడా వెల్లడించారు

సభలు - సమావేశాలు

కృష్ణా జిల్లా దివి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఘంటసాలలో ఈ నెల 27 28 వ తేదీలలో జరుగుతుంది. 27 వ 11 గంట ఇక సభ ప్రారంభమౌతుంది.

తెనాలి సదస్సులో మావో చిత్రం

లోక్‌సభలో ప్రసక్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

తెనాలిలో పోటీపార్టీ చారు జరిపిన కన్వెన్షన్‌లో మావో సే టుంగ్ చిత్రాన్ని ప్రదర్శించడం చాలా శోచనీయమైనదని అనేక మంది సభ్యులతోపాటు కేంద్ర హోం మంత్రి శ్రీ నందా కూడా నేడు లోక్‌సభలో ప్రకటించారు. ఈ విధంగా వీరు మావో చిత్రాన్ని ప్రదర్శించడం చాలా చెడ్డపనియని ఆయన అన్నారు

ఒక 'దురాక్రమణదారు' చిత్రాన్ని ప్రదర్శించిన వారిపై ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదని శ్రీయుతులు భగవత్ ఝా ఆజాద్, హెచ్. వి. కామత్‌తోపాటు పలువురు సభ్యులు అడిగారు.

దీనికి శ్రీ నందా జవాబు చెబుతూ అభిప్రాయం ఒకవిధంగా వుండవచ్చునని, అయితే కోర్టు ద్వారా చర్యతీసుకొనేందుకు చాలినంత ఆధారం వుండకపోవచ్చునని చెప్పాడు.

శ్రీ కృష్ణమాచారికి శ్రీ శాస్త్రి వత్తాసు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

మలేషియా సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడాలనేదే మన ఆశయమని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఇండోనీషియా, మలేషియాలమధ్య సామరస్య సాధనకోసం మనం శాయశక్తులా కృషి చేస్తాం. అగ్నేయాసియా ప్రాంతంలో శాంతి సాధనకోసం మనదేశం తనప్రాతను నిర్వర్తించి తీరుతుంది అని ఆయన అన్నారు.

కౌలాలంపూర్‌లో మలేషియా సమస్యపై అధికమంత్రి చేసిన ప్రసంగాన్ని ఆయన సమర్థించారు శ్రీ కృష్ణమాచారి ఆ ప్రసంగంలో ఇండోనీషియా పేరే ఎత్తలేదు. మనకు ఆ రెండు దేశాలతోనూ సత్సంబంధాలున్నవి అన్నారు

మలేషియా బోర్నియంలో బ్రిటిష్ విమాన దళాలు పొల్గొంటున్నట్లు వస్తున్న వార్తల గురించి బ్రిటన్ కు ప్రాని ధృవపరచుకోవుంటా యేమి చెప్పలేమన్నారు

అగ్నేయాసియా శాంతికి తంగంజరగరాదనీ యీ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలనీ ప్రెసిడెంట్ సోకార్నో కోరుతున్నారు. ఇది చాలా మంచివిషయం అని శ్రీ శాస్త్రి అన్నారు.

సామ్రాజ్యవాదుల సృష్టి మలేషియా

మలేషియా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సృష్టి కౌలాలంపూర్‌లోమనఆర్థికమంత్రి అభ్రసంగం చేసినచ్చిన తరిమిలా బ్రిటన్ న్యూజిలాండ్ సైన్యాలు రంగంలోకిదిగినవి సామ్రాజ్యవాదులు ఆసియా వాసులమధ్య తంపులుపెట్టి వారిని ఒండొరులతో దెబ్బలాడుకొనేలా కవ్విస్తున్నారని శ్రీయూపేమ్‌గుప్తా (కమ్యూనిస్టు) అన్నారు

అందుకు సమాధానంగా శ్రీ శాస్త్రి మలేషియా ఏవిధంగా యేర్పడిందనే అంశంతో మనకు నిమిత్తంలేదు మలేషియా సమగ్రతనూ, స్వాతంత్ర్యాన్నీ కాపాడాలనేదే మన విధానం. మలేషియా, ఇండోనీషియాల మధ్య సామరస్యం యేర్పడాలనేదే మన ఆశయం అని ఆయన అన్నారు.

కేరళలో స్థిరప్రభుత్వం ఏర్పరచగలది కమ్యూనిస్టు పార్టీయే

లోక్‌సభలో శ్రీ వారియర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

కేరళకు స్థిరమైన ప్రభుత్వాన్ని ప్రసాదించగలది కమ్యూనిస్టు మాత్రమేనని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె కె వారియర్ ఉద్ఘాటించారు.

కేరళలో అధ్యక్ష పరిపాలనను అమోదించవలసినదగా కోరుతూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన అధికార తీర్మానంపై చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ వారియర్ పై విధంగా అన్నారు.

కాంగ్రెస్ అభివృద్ధి విరోధకులతో ఏర్పరచుకొన్న అపవిత్ర కూటమినాడు కేరళలో ఏర్పడిన కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేరళ ప్రజల నెత్తిన రుద్దిందని ఆయన విమర్శించారు

అయితే ఈ అపవిత్రకరమైన కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వాన్ని కేరళ ప్రజానీకం ఏకాన్నుండి లాగి పేసిందని ఆయన అన్నారు.

జననంపు నాయకుడు శ్రీ యం. యం ప్రవేదీ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రజలసేవ చేయడానికి మారుగా ప్రజలపై సవారీ చేయడానికి సాధనంగా తయారైందని విమర్శించాడు, కేరళలో మత తత్వాన్ని కాంగ్రెసు ప్రోత్సహించిందన్నారు.

నర్సాపురంలో రవ్వ, మైదా ధరల పెరుగుదల

నర్సాపురం, సెప్టెంబర్ 22

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంలో ఆహార పదార్థాల ధరలు ఇటీవల ఇంకా పెరిగాయి బియ్యం కుడుం రు. 3 00 లగాయతు 3-25 న పై వరకు అమ్ముతూవుంది వేరు సెనగ నూనె వీశె 4-75 లగాయితు రు. 5-00వరకూ అమ్ముతూవుంది.

గోదుమరవ్వ మైదాసీండి అసలు దొరకుటలేదు. దీనికి కారణమేమిటని తాలూకా సప్లయి ఆఫీసరును అడుగగా సరుకు డీలర్ల వద్దకు వచ్చినది డిపోలలో నిల్వవుంది వచ్చిన సరుకునకు రేటు నిర్ణయించి అమ్ముటకు విడుదల చేయాలి ఇది జిల్లా కలెక్టరు చెయ్యాల్సివుంది వారికి చాలాసార్లు వ్రాశాము టెలిగ్రాములు ఇచ్చాం. ఇంతవరకు ఉత్తర్వు రాలేదు అని చెప్పారు (వి. వి)

విజయవాడ శ్రీ విజయశంకర కళాసమితికి గౌరవాధ్యక్షులుగా శ్రీ నక్కా రామారావు(స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాలు), ఉపాధ్యక్షులుగా శ్రీ కొంపెల్ల శివసుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా శ్రీ ఎం. రామచంద్రరావు సహాయ కార్యదర్శులుగా శ్రీ సువర్ణరాజు, కుమారి వినందన, కోశాధికారిగా శ్రీ ఎం వెంకటేశ్వరరావు, సంగీత నిర్వాహకులుగా కుమారి ఎం విజయలక్ష్మి, శ్రీ ఎ. శ్యామసుందర్ ఎన్నికయినారు

నెల్లూరు జిల్లాలో రైతుల ఇండ్లు జప్తు

ఎకరాకు రు 200 ల పైగా విధించిన పెనాల్టీలు అక్రమమైనవని జిల్లారైతుసంఘనాయకుల ఖండన

నెల్లూరు, సెప్టెంబరు 23

నెల్లూరుజిల్లాలో శిస్తు బకాయిల కొరకు రైతుల ఇండ్లను జప్తు చేయటానికి రెవిన్యూ అధికారులు పూనుకోవడం పూర్తిగా అక్రమమనీ, 419 నెం జి వో. మేరకు విధించిన ఎకరాలకు రు 200 లు మించిన పెనాల్టీ పరమ అన్యాయం గనుక వీటినీ, జప్తులనూ వెంటనే ఆపాలని కోరుతూ నెల్లూరుజిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ ఎం శంకరయ్య శ్రీ జి రామచంద్రారెడ్డిగార్లు ఒక ప్రకటన చేశారు.

వారి ప్రకటనలో యిలావుంది:

"నెల్లూరుజిల్లాలో శిస్తులకొరకు నిర్వహించిన జప్తులు చేయడం ప్రారంభించారు. 20 వ తేదీన కోవూరు తాలూకా డిప్యూటి తహశీల్దారు లేగుంటపాడు గ్రామంవచ్చి జప్తులు ప్రారంభించారు. ఇంట్లో పురుషులు లేకపోయినా ఆవులు ఎద్దులు జప్తు చేసినారు. ఇంటి తలుపులతో సహా బిందెలు, మంచాలు పిదివారికితే దానివల్లా జప్తు చేయించినారు. శిస్తులు చెల్లిస్తామనీ వినకుండా విధించబడిన పెనాల్టీలకు వాయిదా యివ్వమనీ కోరిన అంగీకరించలేదు. ఇదేవిధంగా కోవూరు, నెల్లూరు తాలూకాల్లో చాలచోట్ల జప్తులు సాగించుతున్నట్లు వార్తలు వచ్చుచున్నవి.

419 జి ఓ. ననుసరించి యీ ఏడు నెల్లూరుజిల్లాలో విపరీతమైన పెనాల్టీలు విధించినాడు' నెల్లూరుజిల్లాలో ప్రధానంగా కోవూరు, నెల్లూరు తాలూకాల్లో నిరుపేదరైన వ్యవసాయ కార్మికులు పేదరైతులు 10 వేల కుటుంబాలకు పైగా చెరువు లోతట్టు పోరంబోకులను సాగుచేస్తున్నారు సంవత్సరముపై సాగుదార్లపై యకరము 1 కి రూ200 లు పైగా పెనాల్టీలు విధించినారు, శిస్తులబారంతోనే మూల్గుతున్న పేదరైతు కూలీలపై యీ వివరీత పెనాల్టీలు అవివేకం.

జమాబందీల సమయంలో ప్రతి గ్రామం నుండీ సాగుదారులైన స్త్రీ పురుషులు వందల సంఖ్యలో హాజరై యీ అక్రమ పెనాల్టీనీ రద్దుచేయమని అర్జీలు పెట్టినారు ఆగస్టు 30న జిల్లా కలెక్టరు వద్దకు 2 వేలమందికి పైగా రాయదారం వెళ్ళి పెనాల్టీలరద్దుకు మెమొరాండం యిచ్చినారు కలెక్టరు ఈ పరిస్థితినంతా ప్రభుత్వానికికూడ తెలియజేస్తానన్నారు

సెప్టెంబరు 11 వ తేదీ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ నుద్బారెడ్డిగారిని నెల్లూరులో కలుసుకొని ఈ పెనాల్టీలను రద్దుచేయమని జిల్లా రైతు, వ్యవసాయ కార్మికసమస్య ప్రముఖులు మాట్లాడినారు కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ స్వర్ణ వేమయ్యగారే కాక కాంగ్రెస్ శాసన సభ్యులు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి, జి. సి కొండయ్య, ఆనం సంజీవరెడ్డి గారలు కూడా ఇదే విధంగా కోరినారు జిల్లాలో నిలిచిన అన్ని తరగతుల రైతాంగం, 'జమీన్‌రైతు' ఎత్రిక గూడా యీ పెనాల్టీ రద్దును కోరుతున్నారు

ఈ విషయమై శాసనోల్లంఘనకు నిర్ణయం చేయు నీలుచేసినీ రాయదార వర్గం హైదరాబాద్ వస్తే మంత్రివర్గంతో తానుగూడా మాట్లాడుతానని మంత్రి అన్నారు చెప్పారు.

ఒకవైపున అన్ని రాజకీయ పార్టీలు యీ అక్రమ పెనాల్టీని ఖండిస్తున్నవి

రెండవ వైపున కాంగ్రెసు ప్రభుత్వం తన యంత్రాంగాన్ని పేదలపై ఉసికొల్పి వారిని జప్తులతో పీడించి వేధించుతూ వుండడమే అన్యాయం తిండికే బాధపడే ఈ రోజులలో కొంపల తలుపులు గూడా పీకించి వీధులపాలు చేయడం పరమ అన్యాయమని ఖండిస్తున్నాం. అందువల్ల ప్రభుత్వం వెంటనే పెనాల్టీలు మరియు జప్తులు నిలిపివేస్తామని, ఈ అన్యాయమైన 419 జి ఓ. ను, పెనాల్టీలను రద్దు చేయాలనీ, ప్రజాస్వామ్య వాదులంతా ఈ అక్రమాన్ని ఖండించాలని కోరుతున్నాము, ఐక్య సాగుదారులంతా సంఘటితమై ఈ అన్యాయాన్ని తొలగించుకొనుటకు పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

గుంటూరు తాలూకాలో భారీ వర్షం: పల్లపుప్రాంతాల మునక

వంగిపురం, తిమ్మాపురం చెరువులకు గండ్లు: సత్వర సహాయానికి శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తి

పొన్నెకల్లు సెప్టెంబరు 22

శాసనసభ్యులు శ్రీ వంగలూరి కోటేశ్వరరావుగారి ప్రకటిస్తున్నారు:

'గుంటూరు తాలూకా వంగిపురం, తిమ్మాపురం, వల్లిపాడు మున్నగు గ్రామాల పొలాలన్నీ యీ నెల 14, 15, 16 తేదీలలో కురిసిన భారీ వర్షాలవల్ల జలమయమైనాయి ఈ గ్రామాలన్నీ అస్సాపురం హైలెవెల్ ఛానలు నానుకొని పడమరగా వున్నాయి కొండవీటి కొండలకు పది మైళ్ళ దూరంలో తూర్పుగా వున్నాయి. కొండవీటి కొండలపై యేర్పాటి వర్షం కురిసినా ఆ వాగులన్నీ పురకలు పెట్టుకుంటూ వచ్చి యీ గ్రామాల్ని ముంచివేస్తాయి ఈ వాగులు మెకామెకి పారడానికి కాలువ క్రిందుగా తూములు నిర్మించిన మాట నిజమే. అయినా ఈ తూములు మట్టి పేరుకొని యేనాడో పూడిపోయాయి రాను రాను వాగు ప్రవహించే దారి కూడా పూడిపోయింది వరద పొయ్యే దారి లేక నీరంతా యెగతన్ని పొలాలన్నీ ముంచేస్తున్నది తూముల్లో పేరుకున్నమట్టి తీసి వరద సరాసరి పొయ్యేయ్యేటటుచేయమని రైతాంగం యెంత మొరపెట్టుకున్నా ప్రభుత్వానికి చెవిలో పడనేలేదు వరదనివారణ పథకాలు, వ్యవసాయాభివృద్ధి స్కీములు అంటూ అస్తమానమూ రైతాంగంపై ప్రేమ లొలకబోస్తూ గొంతుచించుకునే ప్రభుత్వం పదిసంవత్సరాలుగా యీ ప్రాంతాల మెట్ట మాగాణి పంటల నష్టాన్ని లెక్కగట్టి నివారణ దర్యలేమైనా తీసుకుంటా అంటే నున్న తిన్నాయి. ఈ యేటికిప్పుడే పుత్తరకాత్రలోనే భారీ వరాలు ప్రారంభ మైనాయని యింకా ముందున్న వన్నీ ఇదు వైన కాత్రలే నని రాబోవు పరిస్థితులింకా యెంత భయంకరంగా వుంటాయోనని ప్రజలు ఎక్కువ ఆందోళన చెందుతున్నారు చుట్టి ప్రాంతాలనుంచి వస్తున్న వరద నిలవవుండుట వల్ల ఈ భూములు గూడ ఆయేటి కాయేడు పారంజచ్చి చౌడెక్కి పోతున్నాయి. గతంలో వర్షాలు ఆగిపోయినాక పైరపైరన్నా ఎండుతుందని ఆశ వుండేది భూములు చౌడెక్కిపోవటంవల్ల ఆ యాశగూడ అడియాశయింది

ఈ గ్రామాల పట్లగల వుదాసీన వైఖరికి యింతటనైనా స్వస్తిచెప్పి ప్రభుత్వం యీ కనీస చర్యలైనా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను శాశ్వత మరుగు నివారణ దర్యలు తీసుకునేలోపుగా తక్షణ దర్యగా తూముల్లో పేరుకున్న మట్టిత్రవ్వి సత్వరంగా పొయ్యేయ్యేటాట చేయాలని, పూడిపోయిన వాగు గాడిని లోతు త్రవ్వాలని, ముంపు దెబ్బతిన్న పొలాలకు ఎరువులు ఎప్పటికేసి పైరు బ్రతికించాలనీ, గంట్లువడ్డ చెరువులకు తగు మరమ్మతులు చేయించాలనీ కోరుతున్నాను."

వరదనివారణ పట్ల అధికారుల అలక్ష్యం

వేటపాలెం, సెప్టెంబరు 23

వేటపాలెంనుండి శ్రీ పల్లపోలు సాంబయ్యగారిలా వ్రాస్తున్నారు

దాసట్లతాలూకాలో గత సంవత్సరం ఆకోబరులో వచ్చిన వరదలవల్ల దాదాపు 20 వేల ఎకరాల మంట నష్టమైంది తిండి గింజల కొరత నత్తులకు మేత కొరతతో రైతులు గిజగిజలాడారు.

ఆనాటి వరదను చూచిపోవటానికి జిల్లా కలెక్టరు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, మంత్రులు కూడా వచ్చిపోయారు

రొంపేరు, కుందేరు ముసగు కాల్వలకు చేయవలసిన మరమ్మతులు రైతుల సభల ద్వారా వినిపోయారు నివారణకు చాలా సూచనలు చేయబడ్డాయి అయినా ఏ ఒక్కటి పాటం చేయలేదు మళ్ళీ వరద వచ్చింది.

(మిగతా 4 వ పేజీలో)

సిద్ధిపేట తాలూకాలో తిండి గింజల కటకట

సిద్ధిపేట, సెప్టెంబరు 20

మెదక్ జిల్లా సిద్ధిపేట తాలూకాలో ఆహార పరిస్థితి రోజు రోజుకు విషమించిపోతున్నది. ప్రభుత్వము చౌకదిపోలు తెరుస్తామని చేసిన వాగ్దానాన్ని ఇంతవరకు ఆచరణలో పెటలేదు సిద్ధిపేటలో ఇతవరకుఉన్న చౌకదుకాణాలు మూతబడ్డవి. దొంగనిల్వలను ఎట్టుకున్న తరువాత అధికారణమో వదిలిపెట్టుతున్నారు.

ఉదాహరణకు చిన్న కోడూరు అనే గ్రామంలోసుమారు రెండు వందల క్వింటాళ్ళు జప్తు చేసిన తరువాత సగం ధాన్యాన్ని వదిలివేశారు. ఇదే విధంగా రామవాపురం మరియు మిరుదొడ్డి గ్రామాల్లో జరిగినది దాదాపు 2వ వేల జనాభాగల సిద్ధిపేటలో మూడు వంతులు జనాభా చేనేత కార్మికులు. ఇతర కూలి చేసి జీవించే ప్రజలు హైదరాబాదున్నారు ఇటువంటి ముఖ్యపట్టణంలో గూడ ఒక్క చౌకదుకాణాన్నీ ప్రభుత్వం తెరువకపోవడం విచిత్రంగావుంది వలిచంగా దుకాణములలో ఒక గింజ దొరకకుండపోయినది ప్రభుత్వం మంజూరుచేసిన లేవీగల్లాను ఒకే ఒకదుకాణము పెట్టి అమ్ముటకు జరుగుచున్నది. పేలమంది ప్రజలు ధాన్యము కొనటానికి అక్కడికి వచ్చి దొరకక నిరాశతో తిరిగి పోతున్నారు. ఆ ఒక్క దుకాణంలో నైనా ప్రభుత్వము నిర్ణయించిన సరుకును ధర తారుమారు చేసి అమ్ముతున్నారు. మొత్తము తాలూకాపైన ఆహార పరిస్థితి చాల అధ్వాన్నంగా మారిపోయింది. ప్రజలలో అసంతృప్తి, గందరగోళం బయలుదేరింది, మరొకవైపు ఇంతవరకు చెరువుల్లో నీళ్ళురాక మొత్తము తాలూకా మాగాణి భూములు ఎడారి పడివున్నవి.

అందువల్ల ప్రతి పంచాయితీ ఒక చౌకదుకాణం పెట్టాలనీ, సిద్ధిపేట తాలూకాను కరువు ప్రాంతముగా ప్రకటించి, అవసరమైన చర్యలు తీసుకోవాలనీ దొంగ నిల్వలను స్వాధీన పరచుకున్న తరువాత వదిలి పెడుతున్న అధికారుల చర్యలను గమనించి, తగు చర్యతీసుకోవాలనీ కోరుతూ తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎం. సిరాజుద్దీన్ ఒక ప్రకటన చేశారు.

తూర్పుగోదావరిజిల్లా గొల్లప్రోలు శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటక కళావేదిక వద్ద 6 వ స్మారక నాటకకళోత్సవములు వచ్చే జనవరి 14 నుండి జనవరి 18 వరకు నిర్వహించుటకు నిర్ణయింపబడినది. ఈ సందర్భంగా యేర్పాటు చేయబడిన నాటక, నాటిక, ప్రత్యేకబొటీప్రదర్శన, ఏకపాత్రాభినయములలో పోటీచేయదలచిన సమాజములు, దరఖాస్తు ఫారములు, నిబంధనలకు కార్యదర్శికి వ్రాయారి

సీతారామపురంలో దొడ్లు, ఆస్పత్రి

మున్సిపాలిటీకి యువజన సంఘం విజ్ఞప్తి

విజయవాడ సెప్టెంబరు 20

విజయవాడ సీతారామపురం యువజన సంఘ కార్యవర్గ సమావేశం పదాల సన్యాసిరావుగారి అధ్యక్షతను నేడు జరిగింది శ్రీ సరబ్రహ్మమూర్తి పాల్గొన్నాడు.

విజయవాడ ఎటుగ రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి కొండలరావు అకాల మరణానికి సంతాపం తెలియజేశారు

'దాదాపు 8 వేల మంది, పేద మధ్యతరగతి ప్రజలు నివసించే సీతారామపురంలో నివసిస్తున్నారు. వీరికికనీసం మంచినీరు దొడ్లు, ఆస్పత్రి, పాఠశాల వసతులు లేకున్నవి. పై సమస్యలు మున్సిపల్ కౌన్సిల్‌లో చర్చకు వచ్చినప్పటికీ కూడా దానిపై ఇంతవరకు మున్సిపల్ అధికారులు ఏ విధమైన చర్య తీసుకోలేదు మున్సిపల్ అధికారులు వీటి నిర్మాణానికి పూనుకోవటంతోపాటు పేటలలో ఎయిగుతోంది కుంటలతో రాకపోక నౌకర్యము లు దెబ్బతింటున్న రోడ్లను వెంటనే బాగు చేయించి, సంపులేని ప్రాంతాలలో వెంటనే సంపుల నిర్మాణం జరిగేలా చూడాలని ఈ సమావేశం కోరుతున్నది అలానే ప్రజలంతా ఈ సమస్యల పరిష్కారానికి ఐక్యాందోళనకు సిద్ధపడాలి అని తీర్మానించారు.

మూడువేలమందికి ఒక చౌకదిపోకూడా లేకపోవడంగా మారుతీనగరంలోవున్న ఏకైక దిపోకు పోవటం, అక్కడి ప్రజలు ఇక్కడి ప్రజలు పోవటంవల్ల ఎక్కువమందికి బియ్యం లభ్యంకాక తిరుగుముఖంపట్టటం అరోజు ఎస్టు వరుకోవడం, ఆ చౌకదిపోకూడా ప్రతినిత్యం శెరవక పోవటంవల్ల ప్రజలు ఇబ్బందిపడిపోతున్నారు కనుక సీతారాంపురంలో ఒక చౌకదిపోపెట్టాలని కోరారు.

నెల్లూరుజిల్లా రాజకీయ పాఠశాల

నెల్లూరు, సెప్టెంబరు 22

దక్షిణ నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ రాజకీయపాఠశాల ఈ నెల 15, 16 లలో దామరమడుగులో జరిగింది జిల్లా నలుమూలలనుండి 100 మంది కార్యకర్తలు విద్యార్థులుగాపాఠశాలలోపాల్గొన్నారు. పార్టీముఖ్యులుదా కార్యక్రమం, ప్రచండ కమ్యూనిస్టు ఉద్యమంలో తలెత్తిన సిద్ధాంత భేదాభిప్రాయాలపై శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ, శ్రీ జి. యలమందారెడ్డి గారలు మాట్లాడారు

పాఠశాల విజయవంతంగా జరుగుటకు దామరమడుగు కమ్యూనిస్టులాశ, పేద, మధ్యతరగతి ప్రజలు సహకరించి బాగా తోడ్పడ్డారు గ్రామమును నివాసాలు వ్రాసిన అర్జీలతో, ఎర్ర జెండాలతో అలంకరించారు.

ఈ క్లాసులు పార్టీ విధానం కార్యక్రమాలపై అత్యంతవిశ్వాసాన్నికలిగించినవని పాల్గొన్న వారు వ్యక్తపరచారు.

16 తేదీ రాత్రి శ్రీ స్వర్ణ వేమయ్య ఎంఎల్ ఏ గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వేమూలపల్లి శ్రీ కృష్ణ, పార్లమెంటు సభ్యులు శ్రీ జి ఎల్లమందారెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. కంకయ్యగారలు ఉపన్యసించారు జిల్లా సమితి సభ్యులు కె ఆంధ్రమోహన్ వందన సమర్పణతో సభ ముగిసింది

సభానంతరం నెల్లూరు పట్టణ కార్మిక నాయకుడు శ్రీ తేరా రాయప్పగారి ఆధ్వర్యాన చిన్న విర్మల నృత్య ప్రదర్శన మిచ్చింది.

విశాఖ మున్సిపల్ కార్మికుల విజయం

విశాఖపట్నం, సెప్టెంబరు 22

విశాఖ మున్సిపల్ కార్మికులు సమ్మెకు సంసిద్ధమై చివరకు కరువుభత్యం, కాంపెన్సేటరీ అలవెన్సులవిషయంలో విజయం పొందారు.

ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కొన్ని తరగతుల మున్సిపల్ ఉద్యోగులకు పెంచివదలిన కాంపెన్సేటరీ అలవెన్సు నెలకు రు2 కరువుభత్యం పెంపుదల రు5 కలిసి రు 7 ల చొప్పున విశాఖ మున్సిపల్ పనివారలకుకూడా వర్తింపజేశారు మే జూన్, జూలై నెలలకు చెల్లించారుకూడా.

కాని అమలుచేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు రాలేదని, సెప్టెంబరు నెలలో యిచ్చిన ఆగస్టు నెలజీతాల్లో ఈ పెంచిన రు 7 లను యివ్వలేదు. ఆగ్రహంగా మున్సిపల్ కార్మికులు ఈ నెల 20 వ తేదీనుండి సమ్మెచేయుటకు సిద్ధపడ్డారు.

మున్సిపల్ అధికారులుకూడా సమ్మెపరిస్థితిని ఎదుర్కొడానికి పూనుకొని ప్రచారం, దొంగ యూనియనుగుర్తింపు వగైరాల నిమిత్తం రు 10వేలు మంజూరుకై మొన్న మధ్య జరిగిన కౌన్సిలు సమావేశంలో అభ్యర్థించారు కౌన్సిలు వారు దీనికి నిరాకరించి మున్సిపల్ కార్మికుల ప్రతినిధులతో సమావేశాలద్వారా సామరస్యంగా పరిష్కారం చేయాలని ఒక ఉపసంఘాన్ని నియమించారు.

నిన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ టి యస్ యస్. రాజు, కార్మిక నాయకులు శ్రీ యం. ఎ భద్రం, శ్రీ రౌతు నాగయ్యగారల మధ్య పైవిషయమై సంప్రతింపులు జరిగాయి.

ప్రతి కార్మికునికి ఈ నెల 28 వ తేదీన రెండు నెలల పెంపుదలకొమ్ము (రు 14 లను) అడ్వాన్సు మున్సిపాలిటీ చెల్లించుటకూ యీ లోగా నెలకు రు. 7 లు పెంపుదలను క్రమబద్ధ చేసే ప్రభుత్వ ఉత్తర్వులనుతెప్పించుకొనుటకు అంగీకారం కుదిరింది. (వి. వి.)

శంకర్ మంత్రివర్గంపై విచారణకు నిరాకరణ

లోక్‌సభలో కేరళపై చర్చకు సమాధానమిస్తూ హోమ్‌శాఖ సహాయమంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

"కేరళలో అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న సూచన అనుచితమైనది మాత్రమేకాక, ఆచరణ సాధ్యమైనదికూడాకాదు"నినేడు లోక్‌సభలో కేరళపై రాష్ట్రపతి ప్రకటన గురించి జరిగిన చర్చకు సమాధానం చెబుతూ హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఎన్. హాథీ వివరించారు

కేరళలో త్వరలోనే ప్రజా ప్రతినిధుల పరిపాలన తిరిగి ఏర్పడగల దని ఆయన అన్నారు.

కేరళలో అఖిలపక్ష ప్రభుత్వం స్థాపించా లని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ చేసిన సూచనను శ్రీ హాథీ వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని మార్చకుండా ఈ సూచనను అమలు పరచడం సాధ్యం కాదనీ, ఇది రాజ్యాంగానికి విరుద్ధమైనదని వివరించారు.

శ్రీ హాథీ ఇ కా ంలా అన్నారు:

మన రాజ్యాం మన ప్రయోగాలు చేయలేము. అలాంటి ప్రయోగాలకు ఇక్కడున్న మన రాజ్యాంగం అనుమతించదు.

శ్రీ నాథ్‌పాయ్ మాట్లాడుతూ, కేరళలో సంయుక్త పోలీసిస్టుపార్టీ, కమ్యూనిస్టులతో ఐక్యసంఘటన ఏర్పాటు చేయదలచిన, ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. శ్రీ హాథీ ఇంకా ఇలా అన్నారు.

నిర్వహణలో ప్రజల పాత్రకాదాన్ని అర్థించడంలో ఇప్పుడున్న రాజ్యాంగానికి లోబడిమాత్రమే వ్యవహరించవలసి వుంటుం.

"ఇప్పుడు కేరళలో వున్న పరిస్థితి దృష్ట్యా వివిధ పార్టీలమధ్య సహకారానికి అంతగా అవకాశం లేదుకూడా.

"కేరళ వల్ల కేంద్రం వివక్ష చూపుతున్న దనడం నిరాధారం అన్ని ప్రాంతాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ విధానం.

"దేశం మొత్తం మీద ఆహార సమస్య క్లిష్టంగా వున్నట్టే, కేరళలోను విషమంగానే వుంది.

ఆందోళనవల్ల అభివృద్ధి సాధించబడక పోగా, అభివృద్ధి కార్యక్రమానికి అదిఆటంకం కల్గిస్తుందని శ్రీ హాథీ అన్నారు.

శంకర్‌మంత్రివర్గంపై ఆరోపణల ప్రస్తావన

శంకర్ మంత్రివర్గంపైవచ్చిన ఆరోపణలు నిరాధారమని శ్రీ త్రిశేషులు నెహ్రూ శేల్చిన విషయాన్ని శ్రీ హాథీ తనప్రసంగంలో పేర్కొన్నారు.

దానిపై శ్రీ నాథ్‌పాయ్ మాట్లాడుతూ, కాంగ్రెసు తిరుగుబాటుదారులు కనుక శంకర్ ను త్రివర్గాన్ని బలపర్చితే, శంకర్‌పై తచ్చిన ఆరోపణలను కాంగ్రెసు అధిష్టానవర్గం విచారించగలదని శ్రీ ఎస్ కె. పాటిల్ చెప్పడాని విషయం ఏమంటారని ప్రశ్నించారు.

ఆ విషయం తన కేమీ తెలియదని శ్రీ హాథీ తప్పించుకొన్నారు.

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ అధ్యక్షులు శ్రీ యు ఎన్ ఢేబర్ కాంగ్రెసు అధ్యక్షునితో కలిసి ఎన్నికల ప్రచారానికి కేరళకు ఎందుకు వెళ్ళినట్టు అని శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నించారు

ఆ సమస్యను మరొక సందర్భంలో చర్చించవచ్చునని స్పీకరు అన్నారు

అంతకుముందు జరిగిన చర్చలోపాల్గొంటూ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్ జి రంగా కేరళలో శంకర్ మంత్రివర్గం పతనమై నందుకు హర్షం ప్రకటించారు. శంకర్ మంత్రి వర్గంపై కమ్యూనిస్టులు తెచ్చిన అవినీతి ఆరోపణలను విచారించక పోవటంవల్ల రాష్ట్రంలో పెల్లుబికిన అసంతృప్తి ఏర్పడ సానంగా కేరళలో జరిగినట్లే, తిరిగి కాశ్మీరులో కూడా సంభవించగల అవకాశం లేకపోలేదని ఆయన హెచ్చరించారు.

కేరళపై రాష్ట్రపతి ప్రకటనకు లోక్‌సభ ఆమోదముద్ర

న్యూఢిల్లీ సెప్టెంబరు 23

కేరళలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెడుతూ రాష్ట్రపతి జారీచేసిన ప్రకటనను లోక్‌సభ నేడు ఆమోదించింది.

"నెహ్రూ అవార్డు" ఏర్పాటువిషయం పరిశీలనలో వున్నట్టు చాగ్లా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

"నెహ్రూ అవార్డు'ను ఏర్పాటు చేసే విషయము కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు లోక్‌సభలో నేడు కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్ సి. చాగ్లా వెల్లడించారు.

ఆహారకరువు-దొంగ నిలవదారుల సృష్టి

వడకంచేరి, సెప్టెంబరు 23

నిన్నర్హాతి యిక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ, ఆహార సంక్షోభం కొద్దిమంది దొంగనిల్వ దారులా, స్వార్థపరులా సృష్టి అన్నారు.

బెంగాల్ కార్మిక నాయకుని అరెస్టు

కలకత్తా సెప్టెంబరు 23

యు టి. యు సి. ప్రధాన కార్యదర్శి సభ్యుడు బెంగాల్ ఖాదీ మజదూర్ సభ్యుడు శ్రీ జతీన్ చక్రవర్తిని పోలీసులు నేడు దేశ రక్షణ చట్టంక్రింద అరెస్టుచేశారు.

సభ్యుడు బెంగాల్‌లో సెప్టెంబరు 25వ తేదీన అధిక ధరలకు విరసనగా పార్శ్వతిక సమ్మెను హర్తాళ్‌ను జయప్రదంచేసిందిగా పిలుపు ఇచ్చిన కార్మికనాయకులలో శ్రీజతీన్ చక్రవర్తిఒకరు

గుంటూరు బ్రాంచి ప్రెస్ వర్కర్ల సర్వసభ్య సమావేశం

25న హర్తాళ్‌ను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 23

గుంటూరు బ్రాంచి ప్రెస్‌వర్కర్ల సర్వసభ్య సమావేశం శ్రీ టి. రంగారావు అధ్యక్షతన జరిగింది.

కార్మిక నాయకులు శ్రీ కె యం. లింగం 25 న అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, ట్రేడ్‌యూనియన్లు సంయుక్తంగా తలపెట్టిన హర్తాళ్‌కు గురించి, హర్తాళ్‌కు ఏలుపు ఏడ్కలో ఇవ్వవలసి వచ్చినదీ, ఆహార సమస్యా ఎదిస్కారాలకి ఏ యే మార్గాలు చేపట్టా లో వివరంగా మాట్లాడారు.

తర్వాత సమావేశం దొంగనిల్వదారులను బయటకు లాగి, కిలో బియ్యం 48 పైసలకు అందివ్వాలనీ, వ్యాపకుల్ని జాతీయం చేయాలనీ, ఆధికోత్పత్తి సాధించేందుకు వ్యవసాయ దారులకు సౌకర్యాలను కల్గి చాలనీ, బంజరు భూములను దున్నేవారికి పంచిపెట్టాలనీ, ధాన్య వ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించాలని కోరుతూఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆర్ టి సి కార్మికుల న్యాయమైనకోర్కెలను ప్రభుత్వం అంగీకరించాలని, ప్రభుత్వం వేజ్ బోర్డును నియమించి ప్రెస్ వర్కర్లకు సక్రమమైన జీతాలు నిర్ణయించి చట్టం చేయాలని సమావేశం తీర్మానించింది.

గుంటూరు బ్రాంచి ప్రెస్ వర్కర్లసహాసభ, అక్టోబరు చివరివారంలో జరపాలని, 25 వ తేదీన జరుగనున్న హర్తాళ్‌లో ప్రెస్ కార్మికులంతా పాల్గొని హర్తాళ్‌ను జయప్రదం చేయాలని సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

కేంద్ర ఆహారమంత్రి హైదరాబాద్ పర్యటన వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 24

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం 26 వ తేదీన హైదరాబాద్ రావున్నట్టు లోగడ ప్రకటించారు ఈ పర్యటన వాయిదా పడింది.

గోల్డ్‌వాటర్‌కు ఐసెన్‌హోవరు వకాలా

న్యూయార్క్, సెప్టెంబరు 24

రిపబ్లికన్ అభ్యర్థి గోల్డ్‌వాటర్ అధ్యక్షుడుగా ఎన్నికైతే ఆయన విశ్వశాంతి పరిరక్షణకున్న అవకాశా లన్నింటిని తన్నుకపడ్డానని యోగపడుతాడు అంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు డ్వైట్ ఐసెన్‌హోవర్ నిన్న యిక్కడ ఒక టెలివిజన్ గోష్ఠిలో నిపాదు చేశారు.

రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి గోల్డ్‌వాటర్, ఐసెన్ హోవర్ ఉభయులూ నిన్న యీ గోష్ఠిలో పాల్గొన్నారు.

'అలాధిక్యత గురించి నేను మాట్లాడుతున్నప్పుడే, అవసర మైతే మనం బారాబానికి సిద్ధం గా వుండాలనే దృష్టిలో మాత్రమే. నాకు యుద్ధం రావాలని కోర్కెలేదు' అ టూ గోల్డువాటర్ చెప్పుతున్నారు.

డల్లెస్ సంస్మరణ

ఐసెన్‌హోవర్ తన విదేశాంగ మంత్రి డల్లెస్ విధానాల్ని సమర్థి చారు.

ఆయన ప్రసంగాన్ని అనుక్షణం యుద్ధకూపం అంచుపై నిల్చుతుండే వాడ టారు కాంతిని కావాడటం అదే నర్జిన విధానం. అయితే ఆ విధానాన్ని చాలా తెలివి తేటలతో అమలుజరపాలి. గోల్డ్ వాటర్ అందుకు సమర్థుడు' అన్నారు

'డెమాక్రాటిక్ పార్టీవాళ్లు, అధ్యక్షుడు కెన్నెడీ మన దేశాన్ని దక్షిణ వియత్నాం యుద్ధంలోకి దించారు. ఆ యుద్ధ రోమండి పైటపడటమెలాగో వాళ్ళకు తెలీదు.' అని గోల్డ్‌వాటర్ విమర్శించారు

నన్ను వాళ్ళు యుద్ధవిపాసి అంటారు. నికానికి కెన్నెడీ రక్షణమంత్రి మెక్‌నమారా కంటే మించిన యుద్ధవిపాసి మరొక డుండడు మనకు చెప్పకుండానే ఆయన మనదేశాన్ని అక్కడి యుద్ధంలోకి యీడ్చారు' అన్నారు

దేశంలో విదేశీ పెట్టుబడుల ప్రవేశం పెరుగుదల

రాజ్యసభలో శ్రీ కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

'1958 - 62 మధ్య మనదేశంలోకి విదేశ పెట్టుబడుల రాక తగ్గుముఖం పట్టింది అయితే యీమధ్య, పరిస్థితి 'కొంత' మెరుగైంద'ని ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి యీ రోజు రాజ్యసభలో చెప్పారు

విదేశీయులు యూరపియన్ ఉమ్మడి మార్కెట్ (బోర్డులంతో ఆఫ్రికా దేశాలలో హెచ్చుగా తమ పెట్టుబడులు పెడుతున్నారని ఆయన అన్నారు.

గత బడ్జెట్‌లో మంత్రిగారుచూపిన వస్తుల సౌలభ్యం యేమైనా సత్ఫలితమిచ్చిందా ? అని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎ. డి మణి అడిగారు.

అలాంటి నూచనయేదీ కానరావడంలేదని మంత్రి జవాబిచ్చారు.

మన ఆర్థిక వ్యవస్థలోనికి విదేశ పెట్టుబడుల చొరబాటు ప్రమాదమని ప్రధాని నెహ్రూ యిదివరలో చెప్పారు ఈ విదేశ పెట్టుబడులు మన ఆర్థికాభివృద్ధికి అత్యవసరమని యీనాడు ప్రభుత్వం భావిస్తూన్నదా? అని శ్రీ నిరేన్ ఘోష్ అడిగాడు.

ప్రభుత్వ విధానాల్లో యేమో మార్పు వచ్చిందని భావించడం పొరబాటని మంత్రి జవాబు యిచ్చారు

1958లో భారత దేశంలోని బ్రిటిషు ప్రయివేటు పెట్టుబడి రు. 398.8 కోట్లు కాగా 1960లో రు. 443 3 కోట్లు వున్నాయని అవే సంవత్సరాలలో దేశంలోని అమెరికా ప్రయివేట్ పెట్టుబడులు రు. 60 కోట్లు- రు. 72.6 కోట్లు అని ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి ఆర్. భగత్ అంతకుముందు ప్రకటించారు

ఈ పెట్టుబడులపై వగటు లాభం 8 శాతం వున్నట్టు ఆయన తెలిపారు.

అమెరికన్ అధికారులు ప్రకటిస్తున్న దానినిబట్టి ఈ పెట్టుబడులపై లాభం 20 శాతానికి పైగా వున్నట్లు తేలుతున్నదని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా పేర్కొనగా, ఆర్థికమంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి జోక్యం కల్పించుకొని, కొన్ని పెట్టుబడులపై లాభం 30 శాతానికి కూడా మించి వుండవచ్చునని, అయితే వగటు లాభం గురించి మాత్రమే యిప్పుడు మాట్లాడుతున్నామని వివరించారు.

దొంగ నిల్వదారులను పట్టిస్తే పారితోషికం

శ్రీ కృష్ణప్ప ప్రకటన

బెంగుళూరు, సెప్టెంబరు 23

ఆహార పదార్థాల దొంగ నిల్వల అక్రమాలని తెలిపి. ప్రభుత్వానికి సహాయపడిన వ్యక్తులకు సభ్యులకు తాను వందేసి రూపాయల పారితోషికం ఇవ్వగలనని మైసూరు ఆహారమంత్రి శ్రీఎమ్. ఎ.కృష్ణప్పనే డిక్కడి ప్రకటించారు.

ఫెజోన్‌పేట గృహదహనాల కేసు:

ముద్దాయిల తరఫు న్యాయవాది వాదన

బందరు, సెప్టెంబరు 23

విజయవాడ ఫెజోన్‌పేటకు సంబంధించిన గృహ దహనాల కేసు 9 వ రోజు విచారణ నేడు సెషన్స్ జడ్జి కోర్టులో కొనసాగింది.

ముద్దాయిల తరపు వకీలు శ్రీ ఎస్ వి ఎల్. నరసిం హ తన వాదనను ప్రారంభిస్తూ "ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పిన విషయాలలోని లోపాలను వివరించారు సాక్షి జాకోబ్ మంచి రోడ్డు ఉండగా అడ్డ త్రోవను వెళ్ళినదనడం, నేరాన్ని పరిశోధించిన సి ఐ డి ఇన్‌స్పెక్టరు ఆస్థలాన్ని చూడలేదనడం" పేర్కొన్నారు.

దలసాని పూర్ణచంద్రరావు సాక్షుల్ని పేర్కొని ట్రిప్‌షీటును పరిశీలన చేయడం గురించి ఇన్‌స్పెక్టరు అసలు ప్రయత్నమే చేయలేదన్నారు ఇది నేర పరిశోధనలో వైపల్యమని అన్నారు.

ఎకౌంటెంట్ అనేవన్నిని గురించి ఆయన పేర్కొంటూ 1956 లోని సుప్రీంకోర్టుతీర్పును ప్రస్తావించి, నేరంచేయడాన్ని చూసి ఉరుకున్న వారుకూడా దోషులేనన్నారు.మొదటిసాక్షి కారెపు సూర్యనారాయణకు గృహ దహనాల కుట్ర గురించి తెలుసునీ అందువల్ల ఆసాక్షి కూడ దానిలో భాగస్వామే అనీ, పైగా ఆ విషయాన్ని ఆయన 23వ తేదీ వరకు రహస్యంగా ఉంచాడనీ,తెలిచాడుమరుసటిరోజున నేరం జరిగిన స్థలంలో ఈసాక్షి లేకపోయినా, కుట్ర సమయంలో ఉన్నానని అయినే అంగీకరించాడు కాబట్టి ఏ ఏ. ఏ 44 వ సెక్షన్ ప్రకారం అతడు దోషి అన్నారు. కుట్ర సమయంలో నేరతత్వం కూడ తెలిసింది కనుక నేరం జరిగినచోట ఆసాక్షి ఉన్నా లేకపోయినా ఒకటే.

ఏమ్మట కేసు కథనంలో కమ్యూనిస్టు పార్టీలో చీలికలే ఈ గృహదహనాలకు కారణమన్న వాదనను ప్రస్తావించి కృష్ణలంకకు నిందితులు ఒక్కరిచేత ప్రాసిక్యూషన్ సాక్ష్యం చెప్పించగలిగారనీ, నేరం జర్యాపులో ఇన్‌స్పెక్టరు రాయన్న చెప్పిన దానిపై ఆ కేసు ఆధారపడి ఉన్నదని చెప్పారు.

ఫెజోను పేట గృహాలకు నిప్పుముట్టిన దాన్ని గురించి 3 నుంచి 7 వ సాక్షి వరకు ఏమీ చెప్పలేదన్నారు. ఆద్రమ్మను ఎరుగుదుననీ, అమెతో కలసి ఎన్నికల ప్రచారం చేశానని చెప్పిన కారెపు సూర్యనారాయణ అయినా దీనికి సంబంధించి ఏమీ చెప్పలేదన్నారు నిజమైన కారణ గృహదహనాలకు అతనాదులో మితవాదులో కారణమన్న ఉద్దేశం ప్రజలలో వ్యాపించిందనీ, పోలీసు అధికారులు కూడా దాని కనుగుణంగానే భావించారనీ అన్నారు. అందువల్ల వారి సాక్ష్యాన్నిపరిగణనకు తీసుకునే వీలులేదన్నారు.

కుట్రను ప్రస్తావించి, పరస్పర విశ్వాసం లేనివ్యక్తులతో ఇలా టివి జరగవని, ఈ కుట్రలో పాల్గొన్నా, పాల్గొనకపోయిన అలాంటి వ్యక్తులు కూడా విశ్వసనీయులు కావాలే కాని మరొకరుండ వీలు లేదన్నారు. ముద్దాయిలకు కారెపు సూర్యనారాయణకు సంబంధ మేమిటని ప్రశ్నించి అతడు కమ్యూనిస్టుపార్టీఅభిమానిననిచెప్పాడనీ, అతడు పార్టీ సమావేశాలకు ఎప్పుడూ అధ్యక్షత వహించ లేదనీ, పార్టీ సమావేశాలలోకూడ అతను పాల్గొనలేదని ఒక్క ఎన్నికల సమయంలోనే కమ్యూనిస్టుపార్టీతో సంబంధం ఉన్నట్టు చెప్పడం జరిగిందనీ, తన మితవాదిననీ చెప్పకుండానే ఇపుడొరిని పూల్స్ చేయవచ్చునని భావించినట్లు కనపడు తున్నదన్నారు.

"మొదటి ముద్దాయితో ఈసాక్షికి పరిచయం ఎన్నికలప్రచారంలో 3, 4 ముద్దాయిలలో ఒకరు టౌన్‌ప్లాన్ గ్ మరొకరు ఇ ఇనీరింగ్ సెక్షనులో ఉద్యోగులని, తన సోదరుడు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కనుక అతనిద్వారా ముద్దాయిలతో పరిచయం ఏర్పడిందని అనడం అర్థం లేదు దీనిని అంగీకరించలేము. అధ్యక్షుడితో కలిసి ఫెజోన్‌పేటలోను, ఇతర ప్రాంతాలలోను కమ్యూనిస్టుపార్టికి ప్రచారం చేసిన వ్యక్తి అవార్డు మండి ఎన్నికయిన కౌన్సిలర్ పేరు తనకు తెలియనన్నాడు దీనితో అతని నిజాయితీపడిపోయింది ఇక రెండవ ముద్దాయి ఏ నాడు కంట్రాక్టు కమిటీలో సభ్యుడుగాలేడు రిజిస్టరు కంట్రాక్టర్ల జాబితాలో ఈ సాక్షి పేరు లేదు. కమిటీవారే కంట్రాక్టులను యిస్తారు. ఇక దాని విషయంలో రెండవ ముద్దాయితో పరిచయంఉందే వీలులేదు పోతే, ఎన్నికలలో ప్రచారంచేయడం, పార్టీకి అప్పుడప్పుడు సిరాలాలు ఇచ్చాననడం రెండవ ముద్దాయితో అతనికి సన్నిహితత్వాన్ని రుజువు చేస్తున్నాయా ? అలాంటి వ్యక్తితో అధ్యక్షుడు తీసుకురమ్మని ముద్దాయి చెపుతాడా ? పైగా ముద్దాయి, సాక్షి గవర్నరుపేటలో యాదృచ్ఛికంగా కలుసుకున్నారేగాని ఒక నిర్ణయంపై కాదు. అలాంటపుడు అతనిని అధ్యక్షుడు తీసుకురమ్మని చెప్పే అవకాశం ముద్దాయికి ఏమిటి? ఈ విధంగా మొదటి సాక్షి చెప్పిన దంతా అబద్ధం అని తేలుతుంది

అధ్యక్షుడు మీది అనుమానంతో నేరదరర్యాత అరుంధతమండి. మూడవసాక్షి సుందరరావును పట్టుకుగురు వ్యక్తులు పారిపోతున్న విషయాన్ని, వారిలో మూడవ ముద్దాయిని తను గుర్తుపట్టడం పోలీసులకు మొదటే చెప్పాడు.

రెండవ ముద్దాయిని గుర్తించినట్టు జాకోబ్ చెప్పాడు

రెండవసాక్షి దాసిపీడు యువజన సంఘం కార్యాలయంవద్ద తను పోతరాజు వేషగాళ్లను చూశానని చెప్పాడేకాని కుట్రకుసంబంధించి ఏమీ చెప్పడంలేదు పోలీసు ఇన్‌స్పెక్టరు ముందునానే సాక్షుల స్టేట్‌మెంట్స్ తయారుచేసి వాటికి అయా తేదీలు వేశారు సాక్షులను బలవంతం చేయలేకాని సాక్ష్యం మాత్రం ఇవ్వడం బలవంతంగానే జరిగింది. మొదటిసాక్షి ఇదు కంగీకరించాడు. రికార్డులకు లైసెన్సులు ఇవ్వడం అనేది ఒక డబ్బాన్ని అనుసరించేయాలి సాక్షి 16 జూలైన దరఖాస్తు చేయగా, ఆదేరోజున లైసెన్సు రావడం అశ్చర్యం లైసెన్సు ఇవ్వడానికి ముందు రిక్షాలను పరిశీలించడం వంటి కొంత తతంగం జరగవలసింది. ఈ సాక్షిని ఇచ్చినందుకు లైసెన్సులను సాక్షి రివార్డుగా భావించి ఉండాలి. అ దువల్ల సాక్ష్యానికి విలువలేదు

4 వ సాక్షి చిన్నయ్య మూడవముద్దాయి నాగేశ్వరరావును గుర్తించాడు తనను తోసివేసిన వ్యక్తినిగురించి అతడుచెప్పిన సాక్ష్యం సరిగాలేదు శరీర బొద్దన మనిషిని చూచినా చెప్పినరంగు వేడు అందువల్ల ముద్దాయిని గుర్తుపట్టడంలోని నిజాయితీని శంకించవలసి వస్తోంది అధ్యక్షుడు గురించి తనసాక్షి ఏమీ చెప్పలేదు

3 వ సాక్షి సుందరావు 12 ఉదయం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఇంటి వద్దనాలో చుట్ట కాలుస్తుండగా చూశానన్నాడు అధ్యక్షుడు, వెంకటేశ్వర్లు ఇళ్ళలోనివారి మధ్య సంబంధాలు బాగున్నదున అధ్యక్షుడామెను అనుమానించలేదన్నాడు అధ్యక్షుడు తాను దర్బిలో మానిహాడ సాక్షి ఆమెపైగల అనుమానాన్ని వెల్లడించలేదు. అది వెల్లడించి ఉంటే ప్రజలే ఆమెకు పాఠం చెప్పేవారు

8 వ సాక్షి దలసాని పూర్ణచంద్రరావు తాను ట్రిప్ షీట్సు రాస్తున్నాననీ, ట్రిప్ షీటు పుస్తకాన్ని కోర్టులోదాఖలుచేస్తాననీ చెప్పాడు కాని ఆ తరువాత మరో విధంగా లారీ యజమానికి తన సోదరుడు ఇచ్చివేసినట్టుచెప్పాడు. అతడు సాక్ష్యంచెప్పిన తీరునుచూస్తే ట్యూటర్ చెప్పిన సాక్ష్యం లా ఉంది. దిపెన్సు సాక్షిది. సత్యనారాయణ తన లోపాలను స్వేచ్ఛగా చెప్పడంలేదు మేమే ముద్రలువేసే సందర్భాలున్నాయని చెప్పారు.

తనకు విజయవాడ, హైదరాబాదు నగరాలలో లారీ దున్నాయనీ, పోలీసుబద్ద మేజ స్ట్రేట్ వద్ద ఈ సాక్షి చెప్పాడు ఏ లారీయో మాకు తెలియదు. అందువల్ల అతనికి ఉన్న లారీలను గురించి మేము ఎదారించుకోవలసి వచ్చింది. సాక్షి బోనులోకి వచ్చి ఎ.సి హెచ్. 36 వ నెంబరు లారీని 12 న అకిరిపల్లి తీసుకొనివెళ్ళినట్లు చెప్పాడు ఈ లారీ తాను కాంట్రాక్టుకు తీసుకున్నానన్నాడు మొదట లారీ యజమానిపేరు వరమేశ్వరరావు అనీ తరువాత వరమేశ్వరరావు అనే భక్తరరావనీఅన్నాడు

"పోలీ ట్రిప్ షీటు పుస్తకం దీనిలో కొన్ని పేజీలు చినిగిపోయి ఉన్నాయని నాకు ముందే తెలుసు. కాని ప్రతిపేజీపైనా చెక్‌పోస్టుల ముద్రలు వున్నాయి వీటిని ప్రాసిక్యూషన్ కాదనగలరా? ట్రిప్‌షీట్ పుస్తకాన్ని కోర్టులో దాఖలుచేస్తే, 12వ పూర్ణచంద్రరావు అకిరిపల్లికి ఏగంటలో వెళ్ళింది తెలిపేది. ప్రాసిక్యూషన్‌వారే ఈ పుస్తకాన్ని తన సాక్ష్యానికి మద్దతుగా దాఖలు చేయవలసి వచ్చింది. ఈ పుస్తకంలో కొన్ని లోపాలు, అవకతవకలు ఉండవచ్చు కాని ఇది ఎ. సి. హెచ్ 36 లారీకి సంబంధించిన ట్రిప్‌షీటు పుస్తకం అనునది యథార్థం.

పోలీసు హెడ్ కానిస్టేబుల్ చెప్పిన సాక్ష్యం గమనిద్దాం. జనరల్ డైరీని 12 న ఆరోజునే వ్రాశానని అ త డు చెప్పాడు. మొదటిసాక్షి అ ఉదయం పోలీసు స్టేషనుకు వచ్చినట్టు కానిస్టేబుల్ చెప్పాడు అందువల్ల పూర్ణచంద్రరావు అక్కడకు వెళ్ళటం జరుగుతుంది అయితే పూర్ణచంద్రరావు చెప్పింది యింతవల్ల యథార్థమనే నిర్ణయానికి రావీలులేదు పూర్ణచంద్రరావు రాకుండానే కానిస్టేబుల్ హైర్ సర్వీసు స్టేషనకు పోను చేయడం, అప్పటికే హైర్ సర్వీసు ఏ బయలుదేరి నట్టు చెప్పడం జరిగింది సాక్షితో పూర్వ పరిచయాన్నబట్టి అతని పేరు స్టేషన్ డైరీలోరాశారేకాని అసలుసాక్షి అప్పటికి వెళ్ళనేలేదని నావాదన

ప్రజాస్వామ్య దృష్టిలో ఏ పార్టీ తన అనుయాయులను, తనకు అడగా ఉన్న ప్రజాసేకాన్ని, ఇక్కట్లపాలుచేసే బలవడా లను కోదు

దాసిపీడు కాంగ్రెసు సభ్యుడని చెప్పటం నేను కాదనటంలేదు రెండు సంవత్సరాలు అతను నిరుద్యోగి అ తరువాత అతను హోంగార్డుగా చేరాడు సత్యనారాయణపురంలో అతని స్నేహితుని ఇంటికిదగరమార్గంవుం డగా, ఏతన్నపేట వైపు వెళ్ళే సందర్భమే లేదు అందుచేత ఈ సాక్షి చెప్పినది వాస్తవంగా కనపడుటలేదు.

అసలు ఇదంతా అల్లర్నియర్ నోటీసులతో జరిగింది. వదరుబోతు వాగా వ్యాపించాయి కమ్యూనిస్టులలో లెఫ్టు రైట్ ఎవరో ఒకరు బాధ్యులని అనుమానం ప్రబలంగా ఉంది. దానితోనే పోలీసుల దర్యాప్తు జరిగింది.

అనంతరం రెండు, మూడవ ముద్దాయి తరపున న్యాయవాది శ్రీసాదరావు వాదించాడు

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదన

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రామచయ్య వాదన వినిపిస్తూ ఈ గృహదహనాల వెనుకకొంత రాజకీయ ఉద్దేశం ఉన్నదని రాజకీయనాయకుల పాత్ర ఉన్నదని అన్నారు విజయవాడలో వరసగా ఈ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వీటిని యాదృచ్ఛికంగా జరిగాయని అనలేం. కమ్యూనిస్టు పార్టీలో రెండుగ్రూపు లున్నాయి. ఒకటి రైట్టిస్టు, రెండు లెఫ్టిస్టు కమ్యూనిస్టు పార్టీలో గ్రూపులున్నాయని 1, 2 ముద్దాయిలు అంగీకరించారు.

కృష్ణలంకలో ఒక గ్రూపుకు శ్రీ దలసాని వెంకటరత్నం, రెండవ గ్రూపుకు బతారాములు నాయకులుగా ఉన్నారు. అక్కడ తీవ్రమైన విభేదాలు వారిమధ్య ఉన్నాయి ఎవరు రైట్టిస్టో రికార్డు చేశారా అని అడగవచ్చు కాని అప్రాంతానికిసంబ్ధి ధించిన పోలీసు అధికారి రాయన్న ఈవిషయమై తన కందిన సమాచారంపైనే ఆధారపడ్డాడు. కృష్ణలంకలో లెఫ్టిస్టులు మెజారిటీగా ఉన్నారు. ఈ గృహదహనాలవల్ల వారు బాగానష్టపడ్డారు. సహజ గానే అందుచేత లెఫ్టిస్టులకు రైట్టిస్టులపై కక్ష ఏర్పడింది కృష్ణలంకలోగృహదహనాలు సంభవించిన రోజు 1, 2 ముద్దాయిలు ఆ ప్రాంతానికి ఎందుకువెళ్ళారు? తమ గ్రూపును బలపరచుకునేందుకు ఏదోఒకటి చేయాలి. అందుచేతనే ఫెజోన్ పేటలో గృహదహనాలు జరిగాయి ఫెజోన్‌పేటలో గృహదహనాలు జరగ వించిన తీరు చూస్తే అది బుద్ధిపూర్వకంగా నిస్సందేహంగానే. ఇది ఒక పథక ప్రకారం జరిగింది. నష్టజాతకాలు ఆందోళనలు వ్యాపి చడం వల్లను, బందోబస్తువల్లను, పోలీసులు మెండనే సమర్థవంతమైన దర్యాప్తు జరపలేక పోయారు

పోలీసులు జరిపిన దర్యాప్తు క్రమపద్ధతిలోనే జరిగింది.

ప్రాసిక్యూషన్ సాక్షి చెప్పినదాని ప్రకారం 1వ ముద్దాయి యువజనసంఘం ఆఫీసులో 5వ ముద్దాయితో మాట్లాడాడు అన్నాడు.

'కృష్ణలంకలో రైట్టిస్టులు నిస్సంటిదటం వల్ల మన లెఫ్టిస్టులు బాగా నష్టపడ్డారు. అందుచేత రైట్టిస్టులుబాగాఉన్న ఈప్రాంతంలో నిప్పు అంటించాలి. నీవు అనని చేయాలి మేం ఉండగా నీవు భయపడన వసరములేదు వీటిని నమ్మవద్దుయితే ఈ అగ్ని ప్రమాదాలు సంభవించడానికిగల కారణమేమిటో నువ్వేమే ఇది అచ్చితంగా బుద్ధిపూర్వకంగా జరిగిన గృహదహనాలే గృహదహనాలు సంభవించిన ప్రాంతంనుండి ముగ్గురూ పారిపోవటం, ఈ విధంగా గృహదహనాలు జరగటాన్నిబట్టి దీని వెనుక పెద్ద కుట్ర ఉన్నది.

కమ్యూనిస్టుల మీద మోపటానికి ఇది కాంగ్రెసువాదు వన్నిన వ్యూహమని చెప్పడం అర్థంలేదు గృహదహనాలు జరిగిన సమయంలో ఎటువంటి ఎలక్షన్లులేవు.

పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌వాదనఇంకాపూర్తికాలేదు

తిరుచూర్ జిల్లాలో మిల్లర్లుదాచిన వెయ్యి బస్తాల బియ్యం స్వాధీనం

బియ్యం లేక అనేక హోటళ్లు మూసివేత;

కాలికట్‌లో 500 మందిచే బియ్యపులారీ హస్తగతం

తిరుచూర్, సెప్టెంబరు 23

తిరుచూర్ జిల్లాలోని రైసు మిల్లులనుంచి వెయ్యి బస్తాల బియ్యాన్ని, పోలీసులు గత మూడు రోజుల లోను స్వాధీనం చేసుకొన్నారు.

కాలికట్‌లో అయిదు వందల మంది ప్రజలు బియ్యపు లారీని అడ్డుచేసి, 20 బస్తాల బియ్యాన్ని తాక్కుపోయారు.

తిరుచూర్‌లోని చిన్న చిన్న హోటళ్లన్నీ మూతపడ్డాయి ఇడీలు, దోసెలు దొరకటం కష్టమైపోయింది ఈ జిల్లాలో భోజనం, తదితర తినుబండారాల రేట్లు వచ్చే మొదలు 40 శాతానికి పెరిగి పోయాయి

ఒక వ్యాపారి నాలుగు బస్తాల బియ్యాన్ని దొంగదారుగా ఒకచోట నుంచి మరొకచోటికి తరలిస్తుంటే ప్రజలు అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

చాకదిపో యజమాని ఒకరు 20 బస్తాల బియ్యాన్ని హెచ్చురేటుకు అమ్మబోతుంటే, పోలీసులు ఆ ప్రయత్నాన్ని అరికట్టారు. అతని లైసెన్సును రద్దు చేయ వారు.

కాలికట్ లో

కాలికట్‌లో 500 మంది బియ్యపు లారీని దారిలో అడ్డుచేసి, 20 బస్తాల బియ్యాన్ని తీసుకుపోయ

కలకత్తాలో 944 మంది కార్పొరేషన్ పనివారలచే నిరశనవ్రతం: పోలీసు లారీచార్జికి నిరసనగా సమ్మె కొనసాగింపు

కలకత్తా, సెప్టెంబరు 23

తమ న్యాయమైన కోర్కెల సాధనకు 944 మంది కలకత్తా కార్పొరేషన్ పనివారలు రెండు రోజుల నిరాహార దీక్షను నేడు ప్రారంభించారు. వీరిలో 8 మంది స్త్రీలు కూడా ఉన్నారు. జీవితావసర వస్తువుల ధరలు పెరుగుదల దృష్ట్యా కార్పొరేషన్ ఉద్యోగుల పని వారలందరికీ 30 రూపాయల వరకు కడుపుతత్యాన్ని పెంచాలని తాము కోరుతున్నట్లు కార్పొరేషన్ ఉద్యోగుల, పనివారల ప్రతినిధి ఒకరు పత్రికా ప్రకటన చేశారు

సెప్టెంబరు 21 న శాంతి యాత్రగా బైఠాయింపు సమ్మె చేస్తున్నవారిపై పోలీసులు లాఠీఛార్జీ చేసినందుకు నిరసనగా కార్పొరేషన్ ఉద్యోగులు కార్మికులు, ప్రారంభించిన సమ్మె నేడు రెండోరోజు కూడా కొనసాగుతున్నది.

తమ కోర్కెలను అంగీకరించాలనికోరుతూ కలకత్తా కార్పొరేషన్ పనివారలు 3 వేల మంది సెప్టెంబరు 21 సాయంత్రం కార్పొరేషన్ భవనంలో మేయరు, 60 మంది కౌన్సిలర్లు, బయటకురాకుండా బైఠాయించిన సందర్భంలో పోలీసులు లాఠీఛార్జి చేశారు.

పనివారల సమ్మె పలితంగా రోడ్ల మీద చెత్తా చెదారం కుప్పలు తెప్పలుగా నిల్వ ఉండిపోయింది. కార్పొరేషన్‌లో పి అత్యవసర శాఖలలోమాత్రం సమ్మె చేయకూడదని సంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయం తీసుకొంది తమ కోర్కెలు సాధించబడే వరకు, పోలీసుల లాఠీఛార్జి ఘటనపై విచారణ జరపటానికి కార్పొరేషన్ అంగీకరించే వరకు, కార్మికులు పని నిలుపుదల చేస్తారని సంయుక్తకార్యాచరణకమిటీప్రతినిధితెల్పారు

అక్టోబరు 1 న వేతనాల సమ్మె

ఉపాధ్యాయ కమిటీ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 23

అధిక ధరలకు, పని గంటలహెచ్చింపునకు నిరసనగా ఉపాధ్యాయులు అక్టోబరు 1 వ తేదీన వేతనాలు తీసుకోవడానికి నిరాకరించాలని ఆ రోజు నల్లదుస్తులు ధరించి తమ తమ పాఠశాలలముందు సమావేశంకావాలని రాష్ట్రంలోని నాల్గు ఉపాధ్యాయుల సంఘాలు ఏర్పరచిన సంయుక్త కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘం, తెలంగాణా ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుల గిల్డ్, ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయుల ఫెడరేషన్, ప్రదేశ్ ఉపాధ్యాయుల యూనియన్‌లతో ఈ కమిటీ ఏర్పాటయింది.

ఆ రోజు జరిగే ప్రదర్శనలలో ఇతర యస్. జీ. ఓ.లతోపాటు ఉపాధ్యాయులుకూడా పాల్గొనాలని కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

శ్రీ రాధాకృష్ణకు డీవెలరా విందు

డబ్లిన్, సెప్టెంబరు 22

ఐర్లండుదేశంలో పర్యటించుటకు వచ్చిన భారతదేశ ప్రెసిడెంటు శ్రీ యస్. రాధాకృష్ణ గౌరవార్థం ఐర్లండుదేశ ప్రెసిడెంటు శ్రీ డీవెలరా తమోజు రాత్రి డబ్లిన్‌లోని ఇంటర్ కాంటినెంటల్ హోటలు గొప్ప విందు చేశారు.

కాంగ్రెస్ తప్పులకు కమ్యూనిస్టులదే బాధ్యత అటు

శ్రీ రాజగోపాలచారి వితండ వాదన

మద్రాసు, సెప్టెంబరు 23

కాంగ్రెస్ చేసిన తప్పిదాలన్నింటికీ కమ్యూనిస్టులదే బాధ్యతఅంటూ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలచారి నేడిక్కడ ఒక బహిరంగసభలో వితండవాదానికి పూనుకున్నారు

వచ్చే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంనుండి దించడానికి ప్రజలందిరూ కృతనిశ్చయులు గావాలని ప్రజలనికోరి విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టులకూ, కాంగ్రెస్‌వారికి గాక మరెవ్వరికైనాసరే తమ ఓట్లను యివ్వవలసినదిగా తాను ప్రజలనికాన్ని కోరతానని అన్నారు ఎందుకంటే కాంగ్రెస్‌చేసిన తప్పిదాలన్నింటికీ కమ్యూనిస్టులదే బాధ్యత అంటూ వితండవాదన చేశారు

కాంగ్రెసు దుష్పరిపాలనే ప్రజలలో నిరాశాభావానికి మూలమని ఆయన చెప్పారు

ప్రస్తుతం కాంగ్రెస్ తనంతట తానుగానే విశ్వాసాన్ని కోల్పోయిందనీ ముందే మనే జరుగుతుందోననే భీతితో తల్లడిల్లుతూ వుందనీ అన్నారు. పరిస్థితులు కమ్ముకొస్తూవున్న విషయం నెహ్రూ మరణాంతరమే శేషతెల్లమైందని అయితే దురదృష్టవశాత్తు స్వార్థపరులు ప్రభుత్వం తనవిధానాలను మార్చుకొనకుండా నిరోధించాయని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాలన్నింటినీ పట్టుకొని ప్రజలను నవుంసకులను చేసిందన్నారు.

కాంగ్రెస్ మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ ప్రతిరోజూ కొంతమంది ముఖ్యమంత్రుల అవినీతి బయటపడుతూనే వుందని, దీనికి కాంగ్రెసుపార్టీ మొత్తంగా సిగ్గుపడాలని అన్నారు.

అమ్మకం పన్ను ఎగవేసిన కొన్ని వాణిజ్య సంస్థలపై మద్రాసు వాణిజ్య సుంకాలశాఖ చేసిన దాడుల గురించి ప్రస్తావించి, అరెస్టు చేసిన దానికంటె కూడా ఈ విధంగా ఇండ్లు సోదా చేయడం దారుణమైన దన్నారు.

మద్రాసు రాష్ట్రంలో తానే ప్రథమ పర్యాయము అమ్మకం పన్నును ప్రవేశపెట్టాననీ, అయితే వ్యాపారస్థులు వేధింపబడకుండా నిబంధనలను రూపొందించానని, కాని ప్రస్తుతం అమ్మకం పన్ను రేటును విపరీతంగా పెంచారనీ, చోటా అపీసరుసైతం వ్యాపారిని వేధింపగలుగుతున్నాడనీ అన్నారు

తాను సోవరిజానికి వ్యతిరేకి అన్నదాన్ని ఖండిస్తూ జమీందారీల రద్దు, అంటరానితనం నిర్మూలన లాంటి అనేక పర్యాయాలు తాను మద్రాసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టాననీ, అందువల్లతాను కాంగ్రెసువారికంటె కూడా గొప్ప సోవలిస్టుననీ తాను ప్రవేశపెట్టిన పర్యాయే రుజువు చేస్తాయని చెప్పుకొన్నారు.

తూర్పుజర్మనీ భారతదేశాలమధ్య సంబంధాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22

తూర్పు జర్మనీ ప్రజాస్వామిక రిపబ్లిక్ మంత్రి మండలి ఉపాధ్యక్షుడు శ్రీ గ్రెటెవిట్ కోవస్కీ కేంద్రవిద్యాశాఖ మంత్రి శ్రీ యమ్. సి. దాగ్లాను ఈ రోజున కలుసుకొన్నారు.

వీరు భారత, జర్మనీ దేశాల సంబంధాలు, విద్యాసాంస్కృతిక రంగాలలో మెరుగు పర్చుటకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించారు.

భారతజర్మనీ దేశాల సంబంధాలు ఈ రంగాలలో మంచి సంబంధాలు కలిగివుండి అవి యింకా బలీయంకావటానికి తగుచర్యలు తీసుకోవాలనే శ్రీ విట్ కోవస్కీ అభిప్రాయానికి శ్రీ దాగ్లా హర్షం ప్రకటించారు.

విద్యా సాంస్కృతికరంగాలలో ఏ విధమైన రాజకీయాలకు తావులేదని, ఈ రంగాలలో రెండు దేశాల మధ్య మంచి సంబంధాలు వుండే దుకు తాను ప్రయత్నించగలననీ, దేశాల మధ్య గల అన్ని అడ్డంకులు తొలగిపోవాలనేదే భారతదేశ అభిమతమని ప్రసంగించారు. ఈ మానవ సమాజంలో అభివృద్ధి చెందాలనే ఆశయంకొరకే భారతదేశం కృషి చేస్తున్నదనీ శ్రీ దాగ్లా తమ సంభాషణలో తెలియజేశారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికవ్యయం

వచ్చే వారంలో తాత్కాలికంగా నిర్ణయం జరిగే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23

నాల్గవసంవత్సర ప్రణాళికకు అర్థపెట్టడానికి ప్రతిపాదించినవ్యయాన్నిగురించి ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వచ్చే వారాంతంలో కైరోకు బయలుదేరి వెళ్ళేముందుగానే ప్రభుత్వం తాత్కాలిక నిర్ణయం తీసుకు టుందని తెలుస్తున్నది

ప్రధాని శాస్త్రి నేడు ప్రణాళికాసంఘ సభ్యులతో ఒకగంటకు పైగా సమావేశం జరిపారు ప్రణాళికా సంఘ పునర్నిర్మాణం, జాతీయ అభివృద్ధి మండలి సమావేశానికి సన్నాహ కార్యక్రమం గురించి ఈ సమావేశంలో పరస్పర అభిప్రాయాలు వ్యక్తీకరించుకొన్నట్లు తెలుస్తున్నది

ఆర్థికమంత్రి శ్రీ టి కృష్ణమాచారి కూడా ఈ సమావేశ చర్చలలో పాల్గొన్నారు

జాతీయ అభివృద్ధి మండలి అక్టోబరు 27, 28 తేదీలలో సమావేశమౌతుంది ఈ సమావేశంలో ప్రవేశపెట్టే ముసాయిదా నివేదికను ప్రణాళికా సంఘం రూపొందిస్తున్నది

దీనికిముందు ప్రణాళికాసంఘ డిప్యూటీ చైర్మన్ శ్రీ అశోక మెహతా, తదితర సభ్యులు మూడుగంటలపాటు సమావేశమై నాల్గవ ప్రణాళిక వ్యయాన్ని గురించి చర్చించారు. వీరు ఈ చర్చలలో గట్టివిర్ణయాలు తీసుకోలేదని అయినా కొద్దిరోజుల్లోనే ప్రణాళికాసంఘం ఆలోచనలకు ఏనిర్దిష్టమైన స్వరూపాన్ని తీసుకుంటాయనీ తెలుస్తున్నది నాల్గవ ప్రణాళిక వ్యయాన్ని గురించి తెలియపరిచే ముసాయిదాని నివేదిక అక్టోబరు మొదటివారానికి పూర్తికావచ్చునని తెలుస్తున్నది.

బహుశా ఈ నెల 26 వ తేదీన ప్రధానమంత్రి తిరిగి ప్రణాళికా సంఘ సభ్యులతో సమావేశం జరపవచ్చునని భావిస్తున్నారు

ఈ సమావేశంలో నాల్గవ ప్రణాళిక వ్యయానికి సంబంధించి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రణాళికాసంఘం ప్రధానమంత్రికి సమర్పిస్తుందని తెలుస్తున్నది.

ప్రణాళికా వ్యయాన్ని గురించి రెండు మూడు అంచెలుగా జాతీయ అభివృద్ధి మండలికి వివరించేందుకు ప్రభుత్వ ప్రాథమిక పరిశీలనపై ఒకే అంచెగా నివేదించడం సాధ్యమని ఇప్పుడు భావిస్తున్నారు.

ప్రణాళికా వ్యయం

నాల్గవ ప్రణాళికా వ్యయానికి సంబంధించి రు 20 వేల కోట్లు, రు 25 వేల కోట్లకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయి అందుబాటులో వున్న వనరులకూ, సూచించిన వ్యయానికి ఉన్న అంతరాలను ఇంకా తగ్గించవలసి వుందని తెలుస్తున్నది.

ప్రణాళికా సంఘ పునర్నిర్మాణం

ప్రణాళికాసంఘ పునర్నిర్మాణం గురించి ప్రధాని శ్రీ ప్రణాళికాసంఘ సభ్యులతో నేడు చర్చించారు. ప్రణాళికాసంఘ సభ్యుల కాలపరిమితి, ప్రణాళికా సంఘానికి సహాయసంస్థగా ఒక ప్రణీతులకమిటీ ఏర్పరచే ప్రతిపాదన గురించి ఈ చర్చలు సాగినట్లు తెలుస్తున్నది ప్రణాళికాసంఘ సభ్యుల కాలపరిమితి 5 సంవత్సరాలు ఉండాలని ఈ చర్చలలో నిర్ణయించినట్లు తెలుస్తున్నది

వివిధరంగాలలో ప్రణీతులైన నవారితోకూడుకున్న ఒక సహాయసంస్థను ఏర్పరచడం ప్రణాళికా సంఘం కార్యక్రమాలను రూపొందించడానికి సహాయకారిగా వుండగలదని భావించినట్లుకూడా తెలుస్తున్నది

మంత్రివర్గాలలో ప్రణాళికా విభాగాలు ఉండాలిసిన అవశ్యకతగురించి సభ్యులుపునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది ఈ విధంగా ఉండడం ద్వారా ప్రతిపాదనలను రూపొందించడంలో వాస్తవికత ప్రాముఖ్యత వుండగలదని కూడా వారు చెప్పారు

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ

భూమి సేకరణ జరుగనున్నదని మంత్రివెల్లడి

న్యూఢిల్లీ సెప్టెంబరు 22

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించే సమస్య ఏదశలోవుందని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కుమారన్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం రసాయనికశాఖమంత్రి శ్రీ అలగేశన్ సమాధానమిస్తూ, భూమి సేకరణ కార్యక్రమం ఇంకా పూర్తికాలేదని, 1964 డిసెంబరు అయినకు భూమి సేకరింపబడగలదనీ అన్నారు.

ఈ ఫ్యాక్టరీని ఆంధ్ర షుగర్ కంపెనీ స్థాపించనున్నదనే విషయం పాఠకులకు విదితమే.

ఇందుకు అవసరమైన ఇవ్వడానికి ప్రసంద బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించిందని తెలియజేశారు.

తంతి-తపాలా 3, 4 తరగతుల ఉద్యోగులు

హైదరాబాదులో అఖిలభారత సభ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబరు 23

అఖిలభారత తంతితపాలా శాఖ మూడు, నాలు తరగతుల ఉద్యోగుల ఎనిమిదవ మహాసభ అక్టోబరు 5 నుండి 9 వరకు హైదరాబాదులో జరుగుతుంది. అందుకు సన్నాహాలు చేయడానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షుడుగాను శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షుడుగాను శ్రీ యం కాంతయ్య కార్యదర్శిగాను ఆహ్వానసంఘం ఏర్పాటు చేశారు.

వర్తమాన దేశాలలో ప్రయివేటు పెట్టుబడుల తగ్గుదల

న్యూయార్క్, సెప్టెంబర్ 23

1960 సంవత్సరం మొదలుకొని వర్తమాన దేశాలలో ప్రయివేటు పెట్టుబడ్లు తగుకున్నవని ఐ. రా. స. సాంఘిక, ఆర్థిక వ్యవహారాల సంస్థ యిటీవల ప్రకటించిన ఒక నివేదికలో వెల్లడైంది

అయితే అభివృద్ధిచెందినదేశాలలో మాత్రం ప్రయివేటు పెట్టుబడుల మోతాదు పెరుగుతున్నది

1960 సంవత్సరానికి పూర్వం అభివృద్ధి చెందుతున్నదేశాలకు చేరిన దీర్ఘకాల ప్రైవేటు పెట్టుబడుల మొత్తం 5 వేల మిలియన్ల రూపాయలు 1960 నాటి కివి 4 500 మిలియనులకు, 1961 నాటికి 4 వేల మిలియన్లకు తగ్గింది

విదేశాలకు ప్రయివేటు పెట్టుబడులు నెగుమతి చేస్తూన్న దేశాలలో అమెరికాది అగ్రస్థానం.

నాగార్జునసాగర్‌కు అదనంగా రు. 4 కోట్లు రుణం మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి 1964-65 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రు. 4 కోట్లు అప్పుగాఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి యివ్వడానికి కేంద్రం అంగీకరించిందని, కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ బి ఆర్ భగత్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ వై వి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ 1965-66 ఆదనపు అవసరాలను గురించి రాష్ట్ర ప్రభుత్వంలో అసాంవత్సరిక అవసరాలను గురించి సంప్రదించేటప్పుడు పరిశీలిస్తామని అన్నారు.

న్యూ సెంట్రల్ జ్యూట్‌మిల్స్ కంపెనీ ఆఫ్ కోక్ మార్కెటింగ్ లిమిటెడ్, సాహాబైన్ లిమిటెడ్ కంపెనీలపైనా, కంపెనీలకు చెందిన కలకత్తాలోని ఉన్నతోద్యోగుల యిళ్లపైనా ఆర్థికశాఖ ఉద్యోగులు దాడులు జరిపారని శ్రీ భూపేష్‌గుప్తా అడిగిన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ కంపెనీలపై ఇంకా దర్యాప్తు కొనసాగటం లేదనీ, అయా కంపెనీలపై దర్యాప్తు జరపమని ప్రభుత్వం చేసిన ఉత్తర్వులు చెల్లవని ఆ కంపెనీలు కలకత్తా హైకోర్టులో దావాలువేసినందున హైకోర్టు వ్రేవేశార్థరువివ్వటంవీరికికారణమని అన్నారు దాడులలో స్వాధీనం చేసుకున్న రికార్డులు సీలువేసి, కోర్టు ఆధీనంలో వుంచబడ్డాయని చెప్పారు.

పారిశ్రామిక వివాద చట్టానికి సవరణ

శ్రీ డి. సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

పారిశ్రామిక వివాదాల శాసనానికి కొన్ని సవరణలు ప్రతిపాదించటానికి ఒక బిల్లు త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరుగుతుందని కార్మికశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు పార్లమెంటు సమాలోచన కమిటీవారితో తన యిష్టాగోష్ఠి సమావేశంలో తెలియజేశాడు

ఈ సవరణలవల్ల, పనిజేసే ఏ ఒక కార్మికుడైనా, వరాసరి కన్సీలియేషన్ అధికారికి తన ఉద్యోగ తొలగింపు, నిలుపుదల విషయాలకు సంబంధించిన కష్టనిష్ఠూరాల్ని నివేదించుకొనుటకు అవకాశం ఏర్పడుతుందని వెల్లడించాడు.

కన్సీలియేషన్ అధికారివద్ద సంప్రతింపులు విఫలం అయినప్పుడు వివాదాన్ని మధ్యవర్తి తీర్పునకు యజమాని అంగీకరించనిపక్షం, ప్రభుత్వం తన విచక్షణ వుపయోగించి, ఈ వివాదాన్ని పారిశ్రామిక న్యాయస్థానానికి నివేదించుకునే అవకాశం ఈ సవరణల వల్ల కార్మికునకు కలుగుతుందని తెలియజేశారు

కార్మికులకు యిచ్చే కూలీలో కొంత భాగాన్ని వస్తువుల రూపేణ కార్మికులకు ఇచ్చే అంశాన్నిగూర్చి ఆలోచిస్తున్నట్లు వీరుచెప్పారు

నిత్యావసర ఆహారపదార్థాల ధరల నిలకడపైన, వాటి సక్రమ సరఫరాలపైన మాత్రమే ప్రస్తుతం అమలులోనికి వచ్చే బోనసుచట్టం యొక్క పర్యవసానాలు ఆధారపడి వున్నాయని వీరు అన్నారు

ఆహార వ్యవసాయ తదితర శాఖలలో తాను సంప్రతింపులు జరిపానని, తుదిపరికానికి చివరి రూపురేఖలు దిద్దడం పూర్తికాగానే పారిశ్రామిక శాంతి స్థాయీ సంఘానికి దానిని సమర్పించడం జరుగుతుందని శ్రీ డి. సంజీవయ్య తెలియజేశారు.

సరిహద్దు వివాదాల్లో బలప్రయోగ విసర్జన

ఐ. రా. స. సర్వసభ్య సమావేశానికి సోవియట్ యూనియన్ ప్రతిపాదన

ఐ రా స, సెప్టెంబరు 24

సరిహద్దు వివాదాలనూ భూభాగాలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకునే సందర్భంలో బలప్రయోగ విసర్జన అనే ఒక అంశాన్ని ఐ రా స 19 వ సర్వసభ్య సమావేశం ఎజండాలో చేర్చాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో యీ ప్రతిపాదన పొందుపరుస్తూ సమితికి నిన్ననే ఒక లేఖ అందించారు.

ప్రధాని క్రుశ్చేవ్ గత డిసెంబరులో సమితికి వ్రాసిన ఒక లేఖలో తొలిసారిగా యీ ప్రతిపాదన చేశారు.

సాధారణమైన భూభాగాలకు సంబంధించిన వివాదాలకూ, సరిహద్దు తగాదాలకూ, జాతీయ విముక్తి సందర్భంగా ఉత్పన్నమయ్యే వివాదాలకూ మధ్య స్పష్టమైన వ్యత్యాసం వుందని గ్రోమికో తన లేఖలో స్పష్టంచేశారు విముక్తి చెందిన దేశాలు, తమ విముక్తికోసం పోరాడుతున్న దేశాలు న్యాయంగా తమ వైన భూభాగాలు తమకు రావాలనికోరడం పూర్తిగా 'న్యాయం' అని ఆయన అన్నారు.

భూభాగాలకు సంబంధించిన వివాదాలలో బలప్రయోగానికి పూనుకుంటే వైనిక సంఘర్షణలు తప్పవు.

ఇలాంటి సందర్భాలలో బలప్రయోగం తగదనే అంశం ఐ.రా.స. ప్రణాళికలోనే పొందుపర్చబడివుంది.

వివిధ రాజ్యాలు యేకపక్షంగా, యిరుగు భూభాగాలపై తగాదా పడటం వల్ల వైనిక సంఘర్షణలు యేర్పడి, యుద్ధాలకు దారితీయనేది చారిత్రకానుభవం.

ఇలాంటి వివాదాల విషయంలో బలప్రయోగ విసర్జనకు ఒప్పందం కుదుర్చుకుంటే అది నిరాయుధీకరణ సాధనకుకూడా తోడ్పడుతుంది అని యీ లేఖలో తెలియజేయబడింది.

ప్రపంచ యువజన సదస్సులో వాగ్వివాదం

రష్యా - చైనా ప్రతినిధుల మధ్య

మాస్కో, సెప్టెంబరు 23

చైనాపై దెప్పి తీయడానికి ఒక సోషలిస్టుదేశం భారతదేశానికి సహాయపడుతున్నదని మాస్కోలో జరుగుతున్న ప్రపంచ యువజన సదస్సులో చైనాప్రతినిధి ఒకరు నిందించిన సందర్భంలో రష్యా చైనా ప్రతినిధులమధ్య నేడు తీవ్ర వాగ్వివాదం జరిగింది.

భారతదేశం చైనాను ఎదుర్కొనేందుకు ఒక సోషలిస్టుదేశం సహాయం చేస్తున్నదని చైనా ప్రతినిధి అన్నవె ఆనే సోవియట్ ప్రతినిధి లేచి ఆ సోషలిస్టుదేశం పేరేదో చెప్పమని సవాలు చేశారు.

భారత - చైనా దేశాలమధ్యగల సరిహద్దు వివాదాన్ని శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని కోరుతూ సింహళ ప్రతినిధివరం సదస్సు ప్లీనరీ సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన తర్వాత సందర్భంలో ఈ వాగ్వివాదం రేగింది.

తమ వాణి వినబడకుండా నొక్కివేయడానికి కుట్ర జరుగుతున్నదని చైనా ప్రతినిధి అన్నారు.

భారత్ దురాక్రమణకు చైనాగురయ్యింది. అమెరికా అలాగే ఒక సోషలిస్టు దేశంయొక్క ప్రోత్సాహం భారతదేశానికి లభించింది" అని చైనా ప్రతినిధి అన్నారు.

చైనాప్రతినిధి మాట్లాడటం అయినవెంటనే రష్యా ప్రతినిధి వేదికపైకి వచ్చి మాట్లాడడం

(మిగతా 2 వ పేజీలో)

12 వ, వారం

పలుపురూపొందిన సంస్థ పలుపురహస్యచిత్రం

ఉత్కృష్టాభినయం

డాక్టర్ చక్రవర్తి

నిర్మాత డి. మధుసూదనరావు దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

నవయుగ

GUIDE TO CURRENT DEVELOPMENTS

V. I LENIN:

'Left Wing' Communism: An Infantile Disorder	pp 123	Rs 0 37
Imperialism the Highest Stage of Capitalism	pp 212	Rs 0 25
Against Liquidationism	pp 413,	Rs 1 37
On Peaceful Co-existence	pp 256,	Rs 0.44
The National Liberation Movement in the East	pp 348,	Rs 1 12
On the International Working Class and the Communist Movement	pp 422,	Rs. 1.37

N S KHRUSHCHOV.

Socialism and Communism	pp 176,	Rs 0 20
The Revolutionary Working Class and the Communist Movement	pp 112,	Rs 0.20
Imperialism—Enemy of the People, Enemy of Peace	pp 125,	Rs 0 15
To Avert war, Our Prime Task	pp 175,	Rs. 0 20
The National Liberation Movement	pp 96,	Rs. 0.10
On the Struggle of the CPSU for the Unity of the International Communist Movement M. Suslov	pp 110,	Rs 0 12
Leninism Shows the Way Forward: Y V Andropov	pp 23,	Rs 0 10
Lenin's Principles and Standards of Party Life: L Slepov	pp 66,	Rs 0.20
Proletarian Internationalism is the Banner of the Working People of all Countries and Continents	pp 40,	Rs 0 10
Certain Aspects of the Inner Life of the Communist Party of China	pp 24,	Rs 0 10
Articles and Speeches: Ajoy Ghosh	pp 304,	Rs 1 50

MANUALS AND TEXT BOOKS:

Fundamentals of Marxism-Leninism	pp 735,	Rs 2 44
Marxist Philosophy: V Afanasyev	pp 393,	Rs. 1 75
Fundamentals of Political Economy P Nikitin	pp 403,	Rs. 1 75
History of the Communist Party of the Soviet Union	pp 763,	Rs 3 19

Postage Extra

Order from your Bookseller or from:

VISALAANDHRA PUBLISHING HOUSE,

P O, Machavaram, Vijayawada-4

VISALAANDHRA BOOK HOUSE,

Sultan Bazar, Hyderabad.

ADMARK-64

Account Test, Andhrapradesh

Executive Officers Parts I II P W D, Zillaparishad & Head masters Postal Tuition Offered Apply for free prospectus

ACCOUNT TEST INSTITUTE, P B No 760 MADRAS-8

DBN PRODUCTIONS

డి.బి.ఎన్ వారి

దాగుడుమూతలు

నిర్మాత డి.బి.నారాయణ • దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

మాటలు ముళ్ళపూడి వెంకటరమణ • సంగీతం కె.వి.మహాదేవన్

శ్రీశ్రీ వింధ్యా విడుదల

ఆరోవారం

వెండితెర నవల వెల 60 పైసలు, ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ-4

సంపాదకవర్గం కాళ్లగుడ్ కాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాళ్లగుడ్ కాజగోపాలరావు వ్యక్తంగా అచ్చు ప్రింటర్స్, విజయవాడ-4.